
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 158 | ది. 24-8-2025 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 158 | Date : 24-8-2025 | Sunday | Pages : 8 | Rs.1/- |


# మున్సిపల్ కార్మికులకు రూ. కోటి బీమా

## అక్టోబర్ 2 నాటికి చెత్త రహిత మున్సిపాలిటీలు

- ప్రతిపక్ష హెూదా దక్కని వైసీపీ ఓ విషవృక్షం
- వైసీపీ భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్
- మునిగింది అమరావతి కాదు... వైసీపీ
- దివ్యాంగ పింఛన్లపై అపోహలొద్దు... అర్హులందరికీ ఇస్తాం
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- సభలో 10 వైసీపీ కుట్రలను ఏకరువు పెట్టిన ముఖ్యమంత్రి









**పెద్దాపురం, ఆగష్టు 23 (వార్తాప్రభ) :** ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు వారి ఆరోగ్యాలను పణంగా పెడుతున్న మున్సిపల్ కార్మికుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కొత్త వేతన అకౌంట్ల ద్వారా రాష్ట్రంలో పని చేస్తున్న 55,686 మంది కార్మికులకు అదనపు ప్రయోజనం చేకూరుస్తున్నామని చెప్పారు. ప్రమాదవశాత్తూ మరణించిన రెగ్యులర్ కార్మికులకు రూ.1 కోటి, ఔట్‌సోర్సింగ్ వర్కర్లకు రూ.20 లక్షల చొప్పున వారి కుటుంబాలకు బీమా సొమ్ము అందజేస్తామని అన్నారు. శాశ్వత వైకల్యం పొందినా ఇంతే మొత్తాన్ని అందిస్తామని ప్రకటించారు. అదేవిధంగా వారి పిల్లలకు రూ. 8 లక్షల వరకు విద్యా సాయం చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛతా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో వైద్య విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ప్రసంగించారు.

**పరిసరాల శుభ్రత... అందరి బాధ్యత..** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో సీఎం మాట్లాడుతూ.. 'గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేసిందే కానీ చెత్తను తొలగించలేదు. 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తతో రాష్ట్రాన్ని చెత్తమయం చేశారు. అక్టోబర్ 2 నాటికి అన్ని మున్సిపాలిటీల్లో నూటికి నూరు శాతం చెత్తను తొలగిస్తాం. గ్రామాలు, పట్టణాలే కాదు.. మన ఆలోచనలూ స్వచ్ఛంగా ఉండాలి. మంచి మనసున్న వ్యక్తులు ఉండే తూర్పుగోదావరి జిల్లాలో కూడా గడిచిన ఐదేళ్లలో రౌడీయిజం చేశారు. చెత్త నుంచి సంపద సృష్టించే ఆలోచన చేస్తున్నాం. చెత్త నుంచి కంపోస్ట్ తయారు చేయడం, ప్లాస్టిక్ నియంత్రించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాం.' అని ముఖ్యమంత్రి తెలిపారు.

**పెట్టుబడులు తెస్తుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారు..** వైసీపీ విష ప్రచారాలు, ఫేక్ రాజకీయాలు చేస్తోందని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీ రాజకీయాలు, తప్పుడు విధానాలే సిద్ధాంతంగా వైసీపీ పనిచేస్తోందని ధ్వజమెత్తారు. గడిచిన 10 ఏళ్లలో జరిగిన విష ప్రచారాలను, వైసీపీ కుట్రలను ప్రజలకు వివరించారు. 'మేము ప్రజల కోసం మంచి పనులు చేస్తుంటే వైసీపీ విషం చిమ్ముతోంది. గత ఐదేళ్లలో రాష్ట్రంలో అరాచకాలు సృష్టించి మాపై విమర్శలు చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమం, సుపరిపాలన, అభివృద్ధితో ముందుకెళ్తున్నాం. ఒక్కో ఇటుకా పేర్చుకుంటూ... ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రయాణం చేస్తున్నాం. దేశ, విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకొస్తుంటే రాజకీయ లబ్ధి కోసం అభివృద్ధికి అడుగడుగునా అడ్డంకి సృష్టిస్తున్నారు.' అని ధ్వజమెత్తారు. వైసీపీ చేసిన అత్యంత విష ప్రచారాలైన పది అంశాలను సీఎం వివరించారు. రాష్ట్రంలో ఎలాంటి రాజకీయ పార్టీ ఉందో, వాళ్ల క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో మీరే అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 1. వివేకా హత్య కేసు... 'బాబాయి హత్య అనేది దేశంలోనే క్రిమినల్ పాలిటిక్స్‌కు కేస్ స్టడీ... అవునా, కాదా? తప్పుడు ప్రచారం చేసి ఎన్నికల్లో లబ్ది పొందారా లేదా?' 2. కోడి కత్తి డ్రామా 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నాడు కోడి కత్తి డ్రామా ఆడారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఆ కేసు ఎటుపోయిందో మీరే చూశారు. దీన్ని మిస్టరీగా మార్చారు.' 3. గులకరాయి డ్రామా 'సీఎంగా ఉండి గులకరాయితో హత్యాయత్నం అంటూ కట్టు కట్టుకుని ఎన్నికల డ్రామా ఆడారు.' 4. డయాఫ్రమ్ వాల్ 'అసమర్థతో, నిర్లక్ష్యంతో, అహంకారంతో పోలవరం ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోవడానికి కారణమై... ఆ నెపాన్ని మాపైనే నెట్టారు.' 5. పింఛన్ల నిలిపివేత '2024 ఎన్నికల సమయంలో వాలంటీర్లతో పింఛన్లు ఇవ్వొద్దంటే ఏకంగా ఇంటికి వెళ్లి పింఛను ఇవ్వడమే ఆపేశారు. అక్కడికి రా.. ఇక్కడికి రా.. అంటూ వాళ్ల రాజకీయం కోసం వృద్ధులను ఎర్రటి ఎండలో తిప్పారు. 16 మంది వృద్ధుల ప్రాణాలు తీసి... దానికి చంద్రబాబు కారణం అని సొంత మీడియా ద్వారా ఊదర గొట్టారు.' 6. సింగయ్య మృతి '2024 ఎన్నికల తీర్పు తరువాతా వాళ్లు మారలేదు. పరామర్శల పేరుతో యాత్రలు చేస్తున్నారు. ఈ రాజకీయ ఉనికి యాత్రల కోసం అమానుషంగా తమ వెహికల్‌తో తొక్కించి సింగయ్య అనే కార్యకర్త ఉసురు తీశారు. వీడియో బయటపడే వరకు అసలు ఏం జరిగిందనే విషయాన్ని దాచిపెట్టారు. వీడియో బయటిక వచ్చాక.. సింగయ్య భార్యను ప్రలోభపెట్టి... అంబులెన్సులో చంపేశారని మన పైనే విమర్శలు చేయించారంటే వాళ్లు ఏ స్థాయి క్రిమినల్స్ అనేది అర్థం చేసుకోవాలి.' 7. వీడియో మార్ఫింగ్ 'జనం తన కోసం ఎగబడుతున్నట్టుగా బిల్డప్ ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు.

### ఫిరాయింపు ఎమ్మెల్యేలకు

# స్పీకర్ నోటీసులు





**హైదరాబాద్ ,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ తాజాగా నోటీసులు ఇచ్చారు. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలలో నిన్న ఐదుగురికి నోటీసులు పంపించారు. నేడు మరో ఐదుగురికి నోటీసులు ఇవ్వనున్నట్టు సమాచారం. కాగా, సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. కాగా, న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాత నోటీసులు ఇచ్చినట్టు తెలుస్తోంది. స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏం చేస్తారనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. దీంతో, తెలంగాణ రాజకీయాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. అయితే, స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు నేతలు తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుతారా? లేక రాజీనామా చేస్తారా? అనేది తేలాల్సి ఉంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరారంటూ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి స్పీకర్ నోటీసులు జారీ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై వెంటనే వివరణ ఇవ్వాలని ఆ నోటీసులలో పేర్కొన్నారు. అలాగే మరో నలుగురు ఎమ్మెల్యేలకు కూడా స్పీకర్ నుంచి నోటీసులు అందినట్లుగా సమాచారం. స్పీకర్ ప్రసాద్ కుమార్ నోటీసులపై ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ తనకు వచ్చిన నోటీసులకు త్వరలోనే సమాధానమిస్తానని అన్నారు. తాను అసలు పార్టీ మారలేదని, కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లలేదని స్పష్టం చేశారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నానని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మరోవైపు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు ఇంకా స్పీకర్ నోటీసులు అందలేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగి జగిత్యాల ఎమ్మెల్యేగా గెలుపొందిన సంజయ్. ఆ తర్వాత కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్. అయితే కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వం తీసుకోకపోవడంతో ఎమ్మెల్యేకి నోటీసులపై ఉత్కంఠ నెలకొంది.




జన్మదిన శుభాకాంక్షలు

స్నేహశీలి,ఆత్మీయులు, సీనియర్ జర్నలిస్టు ఆగస్టు 25న జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న "మా" మిత్రులు

శ్రీ దాసరి రామచంద్రరావు గారికి

హార్దిక జన్మ దిన శుభాకాంక్షలు

బడేటి రాధాకృష్ణ
శాసనసభ్యులు, ఏలూరు

షేక్ నూర్జహాన్ పెదబాబు
చైర్ పర్సన్,ఏలూరు నగర పాలక సంస్థ

ఎం ఆర్ డి బలరాం
ఇంచార్జ్ జనసేన ఏలూరు నియోజకవర్గం

అప్పలనాయుడు
జోన్ చైర్మన్ ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ.

దాసరి రాంప్రసాద్
మాజీ అధ్యక్షులు తూర్పు కాపు సంఘం

ఎం శ్రీనివాస్ యాదవ్
ఎడిటర్ అండ్ పబ్లిషర్ "గ్రేట్ అమరావతి" మాసపత్రిక ఏలూరు.

దర్శి సత్యనారాయణ
సీనియర్ జర్నలిస్టు,ఏలూరు

పిల్లి మిల్టన్
సీనియర్ జర్నలిస్ట్, ఏలూరు

శాంత కుమార్
సీనియర్ జర్నలిస్ట్, ఏలూరు.

కొనే సీతా రామ్,
అధ్యక్షులు, ఏలూరు జిల్లా బార్ కౌన్సిల్ అధ్యక్షులు

వార్తాప్రభ
విజయవాడ

మరియు మిత్రబృందం, కుటుంబ సభ్యులు


# దేశంలోనే సంపన్న సీఎం చంద్రబాబు

- రెండో స్థానంలో అరుణాచల్ ప్రదేశ్ సీఎం పెమా ఖండూ
- తక్కువ ఆస్తులున్న సీఎం మమత
- అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ నివేదిక వెల్లడి



**కోల్‌కతా,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** దేశంలోని 31 మంది ముఖ్యమంత్రులలో అత్యంత సంపన్నుల జాబితాలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు అగ్రస్థానంలో ఉన్నారు. ఆయన ఆస్తుల విలువ రూ. 931 కోట్ల మేరకు ఉండగా, అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ రూ. 332 కోట్ల ఆస్తులతో రెండవ స్థానంలో ఉన్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అత్యంత తక్కువ ఆస్తులున్న ముఖ్యమంత్రిగా నిలిచారు. ఆమె ఆస్తుల విలువ కేవలం రూ. 15 లక్షలకు కొద్దిగా ఎక్కువ ఉంది. గత అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసి గెలిచిన తర్వాత ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టిన అభ్యర్థులు దాఖలు చేసిన అఫిడవిట్లలో పొందుపరిచిన ఆస్తుల వివరాల ఆధారంగా అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్) రూపొందించిన నివేదిక ద్వారా ఈ వివరాలు వెల్లడయ్యాయి. దేశంలోని 31 ముఖ్యమంత్రుల మొత్తం ఆస్తుల విలువ రూ. 1,630 కోట్లని నివేదిక పేర్కొంది. తనకు రూ. 15 లక్షల విలువైన ఆస్తులు ఉన్నట్లు మమతా బెనర్జీ ప్రకటించగా జమ్ము కశ్మీరు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆస్తులు రూ. 55 లక్షలని ఏడీఆర్ తెలిపింది. ఆస్తుల విషయంలో కింది నుంచి మూడవ స్థానంలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఉన్నారు. ఆయనకు రూ. 1 కోటి మేర ఆస్తులు ఉన్నాయి. 2020-21లో దాఖలు చేసిన ఆదాయం పన్ను రిటర్న్స్‌లో ఆమె రూ. 15.4 లక్షల ఆస్తులు చూపించారు. 2016 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మమత ఆస్తులు రూ. 30.4 లక్షలు ఉన్నాయి. తన వద్ద రూ. 69,255 నగదు ఉన్నట్లు ఆమె తెలిపారు. ఆమె బ్యాంక్ బ్యాలెన్స్ రూ. 13.5 లక్షలు ఉండగా అందులోనే ఆమె ఎన్నికల ఖర్చులను రూ. 1.5 లక్షలు చూపారు. తన వద్ద రూ. 43,837 విలువచేసే 9 గ్రాముల బంగారం ఉన్నట్లు మమత తెలిపారు. తన పేరిట స్థలం కాని, నివాస గృహం కాని ఉన్నట్లు ఆమె తన అఫిడవిట్‌లో పేర్కొనలేదు.

# ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు తగ్గాయి

- పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలి
- పరిసరాల పరిశుభ్రత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నాయి
- అగిరిపల్లి మండలం శోభనాపురం శివారు బొద్దన్నపల్లి లో వీధులను శుభ్రం చేసి, డ్రైన్లలో పూడిక తీసిన రాష్ట్ర గృహ నిర్మాణ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి



**ఏలూరు/అగిరిపల్లి,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు తగ్గాయని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అగిరిపల్లి మండలం శోభనాపురం శివారు బొద్దానపల్లి పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో వీధులను శుభ్రం చేసి, డ్రైన్లలో పూడికను తొలగించారు. అనంతరం జిల్లాపరిషత్ హై స్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పార్థసారధి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ వ్యాధులకు మూలం అపరిశుభ్ర వాతావరణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏటా 25 వేల కోట్ల రూపాయలకు పైగా ప్రజారోగ్య పరిరక్షణకు ఖర్చు చేస్తున్నదన్నారు. వ్యాధుల మూలంగా ప్రజలు ఆర్థికంగా నష్టపోవడమే కాక, శారీరకంగా కూడా బలహీనులవుతారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాధులు వచ్చిన తరవాత చికిత్స కన్నా వ్యాధులు రాకుండా నివారణకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యే లు అందరూ స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ్ దివస్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలలో పరిశుభ్రతపై చైతన్యం తీసుకువస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిలుపు మేరకు ప్రతీ నెలలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా గత జనవరి నెల నుండి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ చేపడుతున్నారని, మార్పు ఎప్పుడూ ఒక్క రోజుతో రాదని, ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంతో రాష్ట్రంలో ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు గతంలో తక్కువగా నమోదయ్యాయని, ఇది ఒక మంచి శుభ పరిరణమన్నారు. పరిసరాల అపరిశుభ్రంగా, డ్రైనేజీలలో మురుగునీరు నిల్వ కారణంగా దోమలు వ్యాప్తిచెంది మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగంగా కావాలని, ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించినప్పుడే వ్యాధులు మన దరిచేరవని, అనారోగ్యానికి గురికానివారి జీవిత కాలం పెరుగుతుందన్నారు. వ్యక్తిగత, పరిసర పరిశుభ్రల గురించి కరోనా మనకు ఒక గుణపాఠం నేర్పిందన్నారు. పెన్షన్లకు ఏటా 34 వేల రూపాయలు ఖర్చు చేస్తున్నామని, అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ పెన్షన్ అందించడం ప్రభుత్వ ఉద్దేశ్యమని, అదే సమయంలో దొంగ సర్టిఫికెట్లతో పెన్షన్ లబ్దిని పొందే అనర్హులను తొలగించడం కూడా ఆవశ్యకమన్నారు. రాష్ట్రంలో . 65 లక్షల మంది విభిన్న ప్రతిభావంతులకు పెన్షన్లు అందిస్తున్నామని, సంబంధించి కొంతమంది దొంగ సర్టిఫికెట్లతో పొందుతున్నారని, వారిని గుర్తించేందుకు పరిశీలన కార్యక్రమం చేపట్టామన్నారు.

# అష్టలక్ష్మి ఆలయంలో అత్యంత వైభవంగా కోటి కుంకుమార్చన





గుంటూరు,ఆగష్టు 23 (వార్తాప్రభ) : పవిత్ర శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని గుంటూరు అరండల్ పేటలోని అష్టలక్ష్మి ఆలయంలో కోటి కుంకుమార్చనా కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా ముగిసింది. ఆలయ ప్రధాన అర్చకులు మర్రిపాటి ప్రసాదశర్మ సారథ్యంలో నెల రోజుల పాటు శ్రీ అష్టలక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వార్లకు జరిగిన ఈ బృహత్ కార్యక్రమంలో దాదాపు మూడు వేల మందికి పైగా మహిళలు పాల్గొన్నారు. అలాగే శ్రావణ మాసంలోని ఐదు శుక్రవారాలు జరిగిన వరలక్ష్మి వ్రతాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిత్యం శ్రీ చక్ర మహా మేరువుకు అభిషేకం, సహస్రనామ అష్టోత్తర కుంకుమ పూజలు, హెూమాది కార్యక్రమాలు జరిగాయి. అలాగే ప్రతిరోజు భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. అదే విధంగా ఈ నెల రోజుల్లో వచ్చిన ప్రతి శుక్రవారం అమ్మవారికి స్వర్ణ సహస్రదళ పద్మార్చన నిర్వహించారు. అలాగే మొదటి మంగళవారం రోజుల్లో అమ్మవారికి లక్ష విరజాజులతో అర్చన జరుగగా తరువాత మంగళవారాల్లో వరుసగా 108 కిలోల పసుపు, కుంకుమ, గంధంతో పూజలు భక్తి ప్రపత్తులతో జరిగాయి. అదే విధంగా గోకులాష్టమి రోజు నిడుముక్కల అష్టలక్ష్మి గో శాలలలో కృష్ణాష్టమి వేడుకలు నేత్ర పర్వంగా నిర్వహించారు. కాగా శనివారం ఉదయం ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి లక్ష గాజులతో అభిషేకం జరుగ నున్నట్లు ప్రసాదశర్మ తెలిపారు. అందరూ ఆహ్వానితులేనన్నారు.

# స్వచ్ఛ తిరువూరు డివిజన్ గా తీర్చిదిద్దుదాం - ఆర్డిఓ మాధురి





విస్సన్నపేట,ఆగష్టు 23 (వార్తాప్రభ) : స్వచ్ఛ తిరువూరు డివిజన్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ వారు అవగాహన మిగిలిన వారికి అవగాహన కల్పించాలని స్థానిక జిల్లా పరిషత్తు విద్యార్థిని విద్యార్థులకు ఆర్డిఓ మాధురి పిలుపునిచ్చారు. కృషి పట్టుదలతో దేనినైనా సాధించ వచ్చు అని ఆరోగ్య తిరువూరు డివిజన్ గా అందరి జీవితాలలో స్వర్ణమయం చేసేందుకు సమిష్టిగా అడుగు ముందుకు వేద్దాం అన్నారు. ఆరోగ్య సిబ్బంది హ్యాండ్ వాష్ చేయి పద్ధతులను స్టెప్పులు వారీగా వివరించారు. అనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేక అధికారి చక్రాణి, మండల తాసిల్దార్ కె లక్ష్మీ కళ్యాణి, ఎఫ్ఎసి ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో శశి కుమార్, ల్యాండ్ లార్డ్ డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వర రావు దంపతులు, గ్రామపంచాయతీ ఈవో హరికృష్ణ కుమార్, మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, పట్టణ అధ్యక్షుడు కొంగల శ్రీనివాసరావు,విస్సన్నపేట సహకార సంఘ చైర్మన్ కంభంపాటి బద్రీనాథ్, మండల వైద్యాధికారికే శ్రీనివాసరావు, హెచ్ఎం రంగ శోభ రాణి, మండల విద్యాశాఖ అధికారి సుధాకర్ కూటమి సభ్యులు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు జి మధు బాబు, జనసేన పార్టీ అధ్యక్షులు యాసీన్ రెవెన్యూ మరియు హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాని స్టేబుల్ పోస్టులు సాధించిన వారిని సన్మానం చేసిన ఎమ్మెల్యే



పెనుగంచిప్రోలు, ఆగష్టు 23 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు మండలం నుండి కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికయిన నాల్గురు యువకుల ను జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య శనివారం సన్మానించారు,మండలం లో నలుగురు విజయం సాధించడం ఎంతో సంతోషం గా ఉందని అన్నారు.యువత ఇదే స్ఫూర్తి తో పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు.విజయం సాధించినవారు ఉన్నత స్థాయి కీ ఎదిగి ప్రజలకు సేవా చేయాలని అకాంక్షించారు.

# వక్ఫ్ బోర్డు చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కరీముల్లా



నందిగామ,ఆగష్టు 23 (వార్తాప్రభ) : స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్ గా వక్ఫ్ బోర్డ్ ఆస్తులు పరిరక్షణ కోసం హైకోర్టులో కీలకపాత్ర పోషించాలని న్యాయవాది షేక్ కరిముల్లాను ఆంధ్రప్రదేశ్ స్టేట్ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ కోరారు. శనివారం చైర్మన్ అబ్దుల్ అజీజ్ ను ఆయన కార్యాలయంలో వక్ఫ్ బోర్డ్ స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్ కరీముల్లా మర్యాదపూర్వంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛన్నీ అందజేశారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

- ప్లాస్టిక్ నిర్మూలన పై ప్రజల్లో అవగాహన రావాలి
- వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి
- రామచంద్రపురంలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర





రామచంద్రపురం,ఆగష్టు 23 (వార్తాప్రభ) : సమాజాన్ని అన్ని విధాలుగా నాశనం చేస్తూ, ప్రజల ఆరోగ్య భద్రతకు ముప్పు కలిగిస్తున్న ప్లాస్టిక్ నిరోధానికి ప్రజలు, విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహక రించాలని రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పిలుపునిచ్చారు. శనివారం రామచంద్రపురంలో ఇందిరా గాంధీ మున్సిపల్ హైస్కూల్లో జరిగిన స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. తొలుత కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించే ందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, పరిసరాల పరిశుభ్రత ద్వారా నే మంచి ఆరోగ్యం అనే నినాదంతో కూటమి ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం నాడు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వచ్చే సీజ నల్ వ్యాధుల పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కు సహకరించాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వంతో ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి నడుచుకోవాల న్నారు. అనంతరం విద్యార్థులచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు, సమాజాన్ని కూడా ఆరోగ్యవంతంగా చేసినట్లు అవుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగుతుందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఎన్ని సంపదలున్న ఆరోగ్యం లేకుంటే శూన్యమన్నారు. ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించే కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం ఒకేషనల్ కోర్సులు చదివే విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన ఆటోమొబైల్ లాబరేటరీ, ఎలక్ట్రానిక్స్ లాబరేటరీ లను ముఖ్యఅతిధుల చేతులు మీదుగా ప్రారంభించారు. పచ్చదనం పరిశుభ్రత కోసం హైస్కూల్ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డిఇ శ్రీకాంత్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు వుండవిల్లి శివ, కడియాల రాఘవన్, పార్టీ సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్, చందమామ వాసు, ఫణి తేజ, తదితర నాయకులు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వివి సత్యనారాయణమూర్తి, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాటంరాజు దేవస్థాన అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తా..

-ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి



ఒంగోలు,ఆగష్టు 23 (వార్తాప్రభ) : శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థానం కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ ఆధ్వర్యంలో పలువురు ఆలయ కమిటీ బాధ్యులు, జిల్లా యాదవ సంఘం నాయకులు ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి ని కలిసి ఉగాది ముందు రోజు లక్షలాది మందితో జరుగుతున్నటువంటి కాటంరాజు తిరుణాల సందర్భంగా త్రాగు నీటి కొరత ఉందని, అందువలన శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి గురు, ఆదివారాలలో విచ్చేయుచున్నటువంటి సుమారు 500 పైగా భక్తుల సౌకర్యార్థం ఆ ప్రాంతంలో సెల్ ఫోన్ సిగ్నల్ లేదని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నలమల అడవి ప్రాంతంలో ఉన్నటువంటి యాదవుల, యాదవేతరుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ కాటమరాజు, గంగాభవాని దేవతల ఆలయ ప్రాంతమంతా సెల్ ఫోన్ సిగ్నల్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కూడా వారికి నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ఇప్పటికే దాతల సహకారంతో చిన్నపాటి భోజనశాల నిర్మాణం పూర్తయిందని,కానీ అది ఏమాత్రం భక్తులకు సరిపోవడం లేదని ప్రభుత్వం వారు స్పందించి 50 లక్షల రూపాయలతో ఒక కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయవలసినటువంటి అవసరం ఎంతో ఉందని కూడా పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి గారి దృష్టికి నాయకులు తీసుకెళ్లడం జరిగింది. అన్ని విషయాలను సావధానంగా విన్నటువంటి ఏం.పి.మాగుంట తాను తక్షణమే ఇతర ప్రాంతాలకు ఇచ్చినట్టుగా ఆరు లక్షల రూపాయల వ్యయంతో శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తానని, కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మాత్యులు, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర రావు కి రికమండేషన్ లెటర్ కూడా పంపిస్తానని మరియు మిగతా అంశాల పైన స్థానిక తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి తో మాట్లాడి భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తన వంతుగా సహకారం అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తోకపల్లె నరాల వెంకట్ నారాయణ యాదవ్ కూడా ఉన్నారు.

# ఓట్ల చోరీ తో గద్దె నెక్కిన ప్రధాని నరేంద్ర మోడీ తక్షణమే గద్దె దిగాలి-బొర్రా కిరణ్

-మైలవరంలో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు




మైలవరం,ఆగష్టు 23 (వార్తాప్రభ) : ఓట్ల చోరీ తో గద్దె నెక్కిన ప్రధాని నరేంద్ర మోడీ తక్షణమే గద్దె దిగాలని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ డిమాండ్ చేశారు.ఎన్డీఏ కూటమికి సహకరిస్తున్న ఈసీ(ఎన్నికలసంఘం)తీరుకు వ్యతిరేకంగా, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా పీసీసీ అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు మైలవరం పట్టణంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బొర్రా కిరణ్ శుక్రవారం సాయంత్రం కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బొర్రా కిరణ్ మాట్లాడుతూ మోడీ, అమిత్ షా లతో కేంద్ర ఎన్నికల సంఘం కుమ్మక్కు అయ్యిందని ఆరోపించారు.ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం దేశంలో ప్రకంపనలు సృష్టించిందని అన్నారు.'ఒకే వ్యక్తి – ఒకే ఓటు మా పోరాటం' అని,అధికార పార్టీతో కుమ్మక్కైన ఎన్నికల సంఘం (EC) పారదర్శకత లేకుండా ఓట్లను తొలిగించిందని ఆరోపించారు.ఓటర్ల కన్నా పోలింగ్ శాతం పెరగడం,సాయంత్రం 6 గంటల తర్వాత పోలింగ్ శాతం చెప్పకపోవడం, సీసీ ఫుటేజీ కోరినా ఇవ్వ కపోవడం ఇవన్నీ ఎన్నికల సంఘం అక్రమాలకు నిదర్శనమన్నారు. అక్రమార్కులను శిక్షించాలని బీహార్ లో రాహు ల్ గాంధీ చేపట్టిన ఓటర్ అధికారయాత్ర పోరాటా నికి మద్దత్తుగా ప్రజలు కూడా రాహుల్ కు మద్దతుగా నిలబడాలని కోరారు.ఎక్కడ అయితే కాంగ్రెస్ మరియు బీజేపీ కి వ్యతిరేకంగా వున్న రాష్ట్రాలలో,అక్కడ ప్రాంతీయ పార్టీలు బలంగా ఉండి,వారు కూటమి కి సంబందించిన పార్టీ లు అయ్యి ఉంటే వారు అధికారం లోకి రాకుండా అడ్డుకునేందుకు ఈసీ తో కుమ్మక్కై ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (SIR) ను చేపట్టి,అక్కడ ఓట్లను తారుమారు చేసారని,ఇదే విషయాన్ని రాహుల్ ఆరోపిస్తే ఈసీ సమాధానం చెప్పకుండా కేంద్రానికి బానిసలగా పని చేస్తుంది అని విమర్శించారు. EC తప్పులు చేసిన వాటి పై చట్టపరంగా చర్యలు తీసుకొనే అవకాశం లేకుండా మోడీ ప్రభత్వం 2023 లో చట్టం తీసుకురావటం మోడీ – అమిత్ షా ల కుట్ర దాగి ఉందని బొర్రా కిరణ్ అన్నారు.ఇప్పటికైనా ప్రజలు ఆలోచించాలని,రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని,తమ పవిత్రమైన ఓటు హక్కు ను కాపాడు కోవాలని, మీ ఓటు మేరె వేసుకోవాలని,దొంగ ఓట్లతో గద్దె ను ఎక్కినా ఈ మోడీ,ఈ బీజేపీ కి వ్యతిరేకంగా పోరాడాలని,రాహుల్ కు అండ గా ఉండాలని బొర్రా కిరణ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు శీలం రామకృష్ణ,దోసపాటి గిరి కుమార్,మండల పార్టీ అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు,పార్టీ మైలవరం బ్లాకు అధ్యక్షులు దోసపాటి గిరిధర్ కుమార్,మసనం సుధాకర్, అన్నవరపు దుర్గారావు,కొత్తగుండ్ల ఆంజనేయులు,దూరు రవి కుమార్,బండి చంటి,దార్ల నరసింహరావు (DNR), అడ్డగిరి ముసలయ్య ,అక్కల ప్రసాద్,చెరుకు ఆనందరావు,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు అభిమానులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే





పెనుగంచిప్రోలు,ఆగష్టు 23 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు గ్రామంలోని ఆర్.కె. ఫంక్షన్ హాల్లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శనివారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథిగా పాల్గొని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధితులకు 6,లక్షల 93,వేల 454రూపాయలు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన రామావతు సామ్రాజ్యం,కుబగిరి సుగుణ, శివాపురం గ్రామానికి చెందిన ధారావతు పార్వతి, షేక్ మహబూబ్, అనిగండ్లపాడు గ్రామానికి చెందిన తోట మహాలక్ష్మమ్మ, లింగగూడెం గ్రామానికి చెందిన బొప్పిడి రాధమ్మ, తోటచర్ల గ్రామానికి చెందిన చలమల సత్యవతి, నవాబుపేట గ్రామానికి చెందిన షేక్ ఆసిఫ్, గుమ్మడిదుర్రు గ్రామానికి చెందిన తక్కెళ్ళపాటి శ్రీ వైష్ణవి, శనగపాడు గ్రామానికి చెందిన రాతికింద నాగేంద్రం, వెల్దుర్తిపాడు గ్రామానికి చెందిన తోక తిరుమలరావు లకు సహాయనిధి చెక్కులు అందజేయబడ్డాయి. ఈ కుటుంబాలు అనారోగ్య సమస్యల కారణంగా ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన తర్వాత వచ్చిన బిల్లులను ఎమ్మెల్యే సిఫార్సు లేఖ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయగా, ప్రభుత్వం స్పందించి ఆర్థిక సాయం అందించింది.ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్యమాట్లాడుతూ పేదల కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తోంది. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అండగా నిలిచి వారి జీవనోపాధి కొనసాగేందుకు సహకరిస్తోంది అని అన్నారు. పేదల బాధలు తగ్గించి వారికి భరోసా కల్పించడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఎవరికి ఇబ్బందులు వచ్చినా వెంటనే స్పందించి సహాయం అందిస్తాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాజీ ఎంపిపి వేగినేటి గోపాల కృష్ణ మూర్తి,సొసైటీ అధ్యక్షులు కర్ల వెంకటనారాయణ, మాజీ జెడ్ పిటి సీ గజ్జి కృష్ణ మూర్తి, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి. సుదీర్ బాబు, చుంచు రమేష్,వెల్ది. శ్రీనివాసరరావు,కొత్తపల్లి, సతీష్ కుమార్, మురుకుట్ల, వెంకటేశ్వరరావు, మురుకుట్ల, బొజయ్య,మాదినేని, శివ, కాకాని బ్రాహ్మం, శేషగిరి, కొలి పాక. బ్రాహ్మం, నాగేశ్వర రావు, గింజుపల్లి, గోపిచంద్, నూతలపాటి, వెంకట్, ముళ్లపాటి, రాము, జిల్లేపల్లి, ప్రభాకర్, బొడ్డు. శ్రీధర్, (లాయర్) తాటి పూడి, సత్యం బాబు,కందిమళ్ళ. సురేష్, (మెడికషాపు) చింతల. పాండవులు, నంబూరి. కొండలు, తదితరులు పాల్గొన్నారు.

# మ్యాజిక్ డ్రైయిన్లను పరిశీలించిన సీఎం



పెద్దాపురం,ఆగష్టు 23 (వార్తాప్రభ) : కాకినాడ జిల్లా, పెద్దాపురంలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్రలో భాగంగా స్వచ్ఛతా ర్యాలీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. సీఎంతో పాటు ర్యాలీలో ప్రజా ప్రతినిధులు, మెడికల్ విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం అక్కడి మ్యాజిక్ డ్రెయిన్లను సీఎం పరిశీలించారు. వాటి నిర్మాణం, ఉపయోగం గురించి పారిశుధ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వీటి ద్వారా భూగర్భ జలాల పెరుగుదలతో పాటు పారిశుధ్య నిర్వహణ భారం కూడా తగ్గుతుందని కార్మికుల వివరించారు.

# ఘనంగా ఆంధ్ర కేసరి జయంతి వేడుకలు



కృత్తివెన్ను,ఆగష్టు 23 (వార్తాప్రభ) : స్వాతంత్ర్య సమర యోధుడు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు టి వి ప్రసాదు ఆంధ్రకేసరి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ మహెూన్నత స్వాతంత్ర్య ఉద్యమ నాయకుల్లో తెలుగుబిడ్డ ఆంధ్రకేసరి టంగుటూరి ఒకరని,లక్షలాది రూపాయలు సంపాదించి అంతా ప్రజల కోసమే ఖర్చు చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు.1928 లో సైమన్ కమీషన్ కి ఎదురు తిరిగి 'సైమన్ గో బ్యాక్ ' నినాదంతో నిరసనలు,సమ్మెలు చేశారు.ఈ నిరసనలో భాగంగా పోలీసులకు తన గుండెను చూపిన ధీశాలి మన టంగుటూరి అని అన్నారు.అలాగే ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి గా పనిచేసిన గొప్ప వ్యక్తి ఆంధ్ర కేసరి మన టంగుటూరి అని అన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు యేసు పాదం, విజయ్ కుమార్, రాజ్యలక్ష్మి, యేసుబాబు, మురళీ కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన సీఐ గిరిబాబు



విస్సన్నపేట,ఆగష్టు 23 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో వికాస్ విద్యాసంస్థల ప్రాంగణంలో సైబర్ నేరాలపై తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గుడ్డు టచ్ బాడ్ టచ్, ప్రతి ఒక్కరూ పాటించవలసిన ట్రాఫిక్ రూల్స్ యాంటీ ర్యాగింగ్,డ్రగ్స్ వినియోగం వలన కలిగే నష్టాలు రోడ్డున పడుతున్న కుటుంబాలు తదితరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వికాస్ విద్యా సంస్థల అధినేత నరెడ్ల నర్సిరెడ్డి, ఎస్ఐ రామకృష్ణ సైబర్ క్రైమ్ అధికారి చందన తదితరులు ప్రసంగించారు.

# ఒంగోలు లో జరుగు సిపిఐ మహాసభలకు తరలి వెళ్లిన సిపిఐ బృందం..



పెనుగంచిప్రోలు, ఆగష్టు 23 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు మండలం లోని ముచ్చింతాల గ్రామం నుండి ఒంగోలులో జరుగుతున్న భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) ఆంధ్రప్రదేశ్ 28 వ రాష్ట్ర మహాసభలకు సిపిఐ ముచ్చింతాల బృందం బయలు దేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గం,సీనియర్ సీపీఐ నాయకులు వలంకొండ బ్రాహ్మం, మాజీ ఎంపిపి పొన్నం నరసింహారావు, పద్మాల, వెంకటేశ్వర రావు, చల్లాల శివాజీ ( సిదాంతి ), నాగర్ల,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్




కృత్తివెన్ను,ఆగష్టు 23 (వార్తాప్రభ) : స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమం లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు పల్లెపాలెం సచివాలయ సిబ్బంది ఆర్ద్వర్యం లో జరిగినది. ఈ కార్య క్రమంలో కొప్పినీడి సూర్య ప్రకాష్ విద్యార్థులచే స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్య క్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు టి వి ప్రసాదు,ఉపాధ్యాయులు యేసు పాదం, విజయ్ కుమార్, రాజ్యలక్ష్మి, యేసుబాబు, మురళీ కృష్ణ, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అమావాస్య అన్నదానం... మహాభాగ్యం

**పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం, అమావాస్యను పురస్కరించుకొని అన్న సంతర్పణ చేయడం అభినందనీయమని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. శనివారం కొత్తగూడెం చిల్డ్రన్స్ పార్క్ వద్ద అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో అన్న సంతర్పణ చేయడానికి ముందుకు వచ్చిన ప్రముఖులకు వారి కుటుంబసభ్యులకు దేవుడి ఆశీస్సులు ఉండాలని కోరారు చేస్తున్న ప్రతి పనిలో విజయం చేకూరాలని ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ళు వర్థిల్లాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు కొదుమూరి శ్రీనివాసరావు, కంబంపాటి రమేష్, గునపాటి ఆనంద్, జీవీ, వీరభద్రం,అచ్యుతం, ప్రకాశరావు, సుదర్శన్,సురేష్,సుదాకర్,నగేష్, పలువురు పురప్రముఖులు పాల్గొన్నారు.

# అలరించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,ఆగష్టు 22 (వార్తాప్రభ):** మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సంగీత నృత్య కథనం తో " శ్రీ కృష్ణ లీల అనుభవం" భాగవత కథలతో శ్రీ కృష్ణుడి నృత్యసంగీతకథ గ ప్రదర్శించారు రమాకాంత్ గాత్రం,నృత్యం పై నాగప్రాప్తి,జాహ్నవి,లక్ష్మి వైష్ణవి,సత్యశ్రీ, ఉర్షిత,హర్షిత లు,ధ్రువ వయోలిన్ పై,శ్యామకృష్ణ మ్రిదంగం,సంజన కథానుగానం చేసారు. సాయికృష్ణ డాన్స్ అకాడమీ గురువు ఉదయశ్రీ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో గణపతి, శ్రీవిఙ్ఞారాజం ,కాలభైరవాష్టకం, గరుడ గమన,అచ్యుతం కేశవం, రామాష్టకం ,భద్రశైల, శివతాండవం,కృష్ణం, నమరామాయణం,రరవెను, మధుర మధుర,పారస్ తిల్లాన అంశాలను ఇంద్రాక్షి,ప్రణీత,మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# సాంప్రదాయ పద్ధతుల్లోనే వినాయక ఉత్సవాలు జరపాలి

***ఉత్సవ నిర్వాహకులకు గోగులపాటి కృష్ణమోహన్ పలు సూచనలు***



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 23 (వార్తాప్రభ) :** ఆగస్టు 27వ తేదీ బుధవారం వినాయక చవితి జరగనుంది. ఉదయం 4.30 గంటల నుండి సిద్ధి వినాయక పూజ చేయుటకు శుభప్రదమైన సమయమని శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ తెలిపారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 7, ఆదివారం రాత్రి 9.56 నిమిషాలకు చంద్రగ్రహణం సంభవించనుందని, అందువల్ల వినాయక ఉత్సవాలను 13 లేదా 21 రోజులు నిర్వహించడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. కాబట్టి భక్తులు 9 లేదా 11 రోజులపాటు మాత్రమే వినాయక ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఉత్సవ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. మండపాల వద్ద వేద మంత్రోచ్చరణలు, వేదపండితుల ఆశీర్వచనాలు, శ్లోకాలతో వాతావరణాన్ని పవిత్రంగా ఉంచాలని, సాంప్రదాయ దుస్తులతోనే పూజల్లో పాల్గొనాలని సూచించారు. డిజేలు, డిస్కోలకు బదులుగా శాస్త్రీయ నృత్యాలు, హరికథలు, కోలాటాలు, భక్తిరస పాటలు, సంప్రదాయ%-%సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, అంతరించిపోతున్న కళలకు వేదిక కల్పించి కళాకారులను, చిన్నారులను ప్రోత్సహించాలని కోరారు. వినాయక మండపాలను ఏర్పాటు చేసే చోట భద్రతా చర్యలు తీసుకోవాలని, అగ్ని ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. శబ్ద కాలుష్యం, పర్యావరణ కాలుష్యం నియంత్రణలో భాగంగా మట్టి గణేశ విగ్రహాలకే ప్రాధాన్యం ఇవ్వాలని, ప్లాస్టిక్, థర్మాకోల్ విగ్రహాలను వాడరాదని స్పష్టం చేశారు. ప్రతిష్ఠ, నిమజ్జన కార్యక్రమాలలో శాంతిభద్రతలు కాపాడేలా నిర్వాహకులు, భక్తులు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. నిమజ్జనం రోజున కోలాటాలు, భజనల ఊరేగింపుతో సాంప్రదాయ మేళాలు శోభాయమానంగా సాగాలని సూచించారు. చంద్రగ్రహణం సెప్టెంబర్ 7న ఉండటంతో, అందుకు ముందుగానే నిమజ్జనం పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. పండుగను భక్తి ప్రాధాన్యంతో మద్యం, మాంసం, మత్తు పదార్థాలకు దూరంగా ఉంచి జరుపుకోవాలని, అన్నదానం, రక్తదానం, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. చిన్నారులకు వినాయక గాథలు, వ్రత ప్రాధాన్యం వివరించే కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భవిష్యత్ తరాలకు సనాతన సంప్రదాయాలను చేరవేయాలని శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ తెలిపారు.

# న్యాయ సేవ... విజ్ఞాన నావ!!

● చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి ● నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలి ● ప్రేమ పేరుతో భవితవ్యం కోల్పోవద్దు ● జడ్జి డాక్టర్ టి.శ్రీనివాసరావు




**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 23 (వార్తాప్రభ ప్రతినిధి)** న్యాయ సేవ... విజ్ఞాన నావ అని రామగుండం మండలం లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్, అదనపు జిల్లా సెషన్స్ జడ్జి డాక్టర్ టి.శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు శనివారం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు అవగాహన కార్యక్రమానికి జడ్జి ముఖ్య అతిథిగా హాజరై స్టూడెంట్స్‌కు కొన్ని చట్టాలను వివరించారు. అలాగే సమాజంలో చెడు ప్రభావాలను విడిచి, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, మంచిగా మెలగాలని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు. చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవడంతో పాటు క్రమశిక్షణ, చక్కని అధ్యయనం ద్వారా అభ్యున్నతి సాధించాలని ఆకాంక్షించారు. వేధింపుల నిరోధానికి చట్టాలు ఉన్నాయని వివరించారు. చదివే వయసులో ప్రేమ పేరుతో కొందరు భవితవ్యాన్ని కోల్పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ నరేష్, డాక్టర్ డి.కిరణ్మయి, వన్ టౌన్ ఎస్ఐ, అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో వినాయక ఉత్సవాలు!!

● మతసామరస్యానికి ప్రతీకగా నిలవాలి ● సోషల్ మీడియా పుకార్లను ఎట్టి పరిస్థితుల్లో నమ్మొద్దు ● రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 23 (వార్తాప్రభ ప్రతినిధి)** గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతి యుత వాతావరణంలో ఎలాంటి అపశృతి జరుగకుండా జాగ్రత్తలు పాటిస్తూ ఉత్సవాలు నిర్వహించుకోవాలని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఈ మేరకు శనివారం సిపి కార్యాలయంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ...... జాతి, మతం భేదం లేకుండా అందరూ సోదర భావంతో మెలుగుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిలవాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా వచ్చే పుకార్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దు అని కోరారు. ఎలాంటి ఇబ్బందికర సమస్యలు తలెత్తిన డయల్ 100, కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656597 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. ఈ శాంతి కమిటీ సమావేశంలో రెండు జిల్లాల పోలీస్ అధికారులు హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మతాల కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి.

● హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయకుమార్ సేవలు అభినందనీయం
● శాసనసభ్యులు అరికెపూడి గాంధీ.



**శేరిలింగంపల్లి,ఆగష్టు 23 (వార్తాప్రభ):** వినాయకచవితి పర్వదినం ను పురస్కరించుకుని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 6,000 మట్టి వినాయకుల ప్రతిమలను ఉచితంగా పంపిణీ కార్యక్రమం ను వివేకానంద నగర్ లో పిఏసీ చైర్మన్ ఆరెక పూడి గాంధీ కార్యలయం లో కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ప్రారంభించి,ప్రజలకు పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూపర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాద్యత తీసుకోవాలని, హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6000 మట్టి వినాయకుల ప్రతిమలు పంపిణీ చేయడం చాలా అభినందనీయం అని,గత 10 సంవత్సారాలుగా హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ చేపడుతూ పర్యావారణ విషయంలో తమదైన పాత్ర పోషించడం పట్ల ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ ని పిఏసీ చైర్మన్ గాంధీ ప్రత్యేకంగా అభినదించారు. వినాయక ప్రతిమలను చేసేది మట్టితో అలకరించేది ఆకులతో,పూజించేది పూలతో,నిమజ్జనం చేసేది నీటితో గణపతి అంటే ఆకృతి కాదు,ప్రకృతి మన సనాతన సంస్కృతి అని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం మరియు చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని,అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని,ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని,మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా భవిష్యత్ తరాల ను దృష్టిలో పెట్టుకొని సమాజ హితం పర్యావరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ హితం ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయక విగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయి అని,పర్యావరణ సమతుల్య త దెబ్బ తింటుంది అని కావున భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పూజించి పర్యావరణంను పరిరక్షించాలని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని,మొక్కే శ్రీరామ రక్ష అని, మొక్కలు నాటడం మనందరి సామాజిక బాధ్యత అని,నాటిన మొక్కలను సంరక్షించడం మనందరి బాధ్యత అని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం 6 వేల మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయనున్నట్లు ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండా విజయ్ మరియు నాయకులు సంజీవ రెడ్డి,మంత్రి ప్రగడ సత్యనారాయణ,ఇబ్రహీం, పురెందర్ రెడ్డి,అష్రాఫ్,శోభన్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి భవిష్యత్తు బంగారుమయం చేసుకోండి!!

● పోటీ ప్రపంచంలో సబ్జెక్టుతోపాటు లాంగ్వేజ్ స్కిల్స్ ఎంతో అవసరం ● చదువుతో పాటు ఆటపాటల్లోనూ రాణించండి ● సమాజానికి సేవ చేసే స్థానంలో నిలబడండి ● ఫ్రెషర్స్ పార్టీ స్నేహ భావం పెంపొందిస్తుంది ● లింగాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పి.సదానందం






**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 23 (వార్తాప్రభ ప్రతినిధి)**కష్టపడి చదివి భవిష్యత్తు బంగారుమయం చేసుకోండి అని లింగాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పి.సదానందం విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు శనివారం ఆ పాఠశాలలో ఫ్రెషర్స్ పార్టీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ......పోటీ ప్రపంచంలో సబ్జెక్టుతోపాటు లాంగ్వేజ్ స్కిల్స్ ఎంతో అవసరం అని సూచించారు. చదువుతో పాటు ఆటపాటల్లోనూ రాణించండి అని సమాజానికి సేవ చేసే స్థానంలో నిలబడండి అని తెలిపారు. జూనియర్స్ సీనియర్స్ విద్యార్థుల మధ్య ఫ్రెషర్స్ పార్టీ స్నేహ భావం పెంపొందిస్తుంది అని అన్నారు. ఈ వేడుకలలో జూనియర్స్, సీనియర్స్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఆడి పాడి నృత్యాలతో కేరింతల నడుమ ఉత్సాహంగా వేడుకలను కొనసాగించారు. కంటతడి పెట్టించే అనుభవాలను పంచుకోవడం కొస మెరుపు.

# సిపిఐ పార్టీ రాష్ట్ర మహాసభలకు తరలి వెళ్ళిన జగ్గయ్యపేట సిపిఐ బృందం

**జగ్గయ్యపేట ఆగష్టు 23 (వార్తప్రభ)**పట్టణం నుండి ఒంగోలులో జరుగుతున్న భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) ఆంధ్రప్రదేశ్ 28 వ రాష్ట్ర మహాసభలకు సిపిఐ జగ్గయ్యపేట బృందం బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ యన్.టి.ఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ప్రముఖ న్యాయవాది జూనెబోయిన శ్రీనివాసరావు,సిపిఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ,సిపిఐ మండల కార్యదర్శి మెటికల శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు నంబూరి చలపతిరావు,షేక్ మీరా,రాణి,కుమారి,ఆదెమ్మ,ఏఐవైయఫ్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు,ఏ.ఐ.యస్.యఫ్ కార్యదర్శి షేక్ చాందు,నాయకులు తురకా రాంబాబు,ఫ్రాన్సీస్ తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

## హైదరాబాద్

# నూతన గ్రంథాలయాల భవనాలను నిర్మించండి

***-కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు***



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం,జిల్లాలోని చంద్రుగొండ దమ్మపేట మండల కేంద్రాల్లో నూతన గ్రంథాలయ భవనాల నిర్మాణం కొరకు సహకరించాలని కోరుతూ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి బాటిల్ కు వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలకు మరింత ఆదరణ పెరిగిందని, పోటీ పరీక్షలకు సిద్ధపడే యువత పెద్ద ఎత్తున గ్రంథాలయాల పై ఆధారపడి చదువుకుంటున్నారని చెప్పారు. వారికి సరైన వసతులు కల్పిస్తే మరింతగా అభివృద్ధి పథంలో సాగేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ సమన్వయంతో ముందుకు సాగుతూ నూతన భవనాలను నిర్మించుకుందామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ వాసం రాణి,మండల నాయకులు వాసం శ్రీను, చిన్ని, చెట్టి యువజన నాయకులు, భవన నిర్మాణ దాత కక్కిరాల రమేష్,,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన్ ,పబ్లిక్ టాయిలెట్స్, బస్ షెల్టర్ కొరకు కలెక్టర్ కు వినతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుజాతనగర్, మండల కేంద్రంలో బస్ షెల్టర్ ,పబ్లిక్ టాయిలెట్స్, అంబేద్కర్ భవన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు శనివారం నాడు వినతి పత్రం అందజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ బహుజన మహాత్ముడు జ్యోతిరావు పూలే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కార్యక్రమాలు నిర్వహించేందుకు మండల కేంద్రంలో వేదిక లేక రోడ్లపై మహనీయుల చిత్రపటాలు ఉంచి కార్యక్రమాలు నిర్వహించవలసి వస్తున్నదని అన్నారు ,బస్ షెల్టర్ లేనందున ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నదని, పబ్లిక్ టాయిలెట్స్ లేక మహిళలు మరియు అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నామని తెలిపారు వినతి పత్రం అందించిన వెంటనే కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, అంబేద్కర్ భవన్ బస్సు షెల్టర్ త్వరలో ఏర్పాటుకు కృషి చేస్తానని ,పబ్లిక్ టాయిలెట్స్ పనులు వేగవంతం అవుతాయని కలెక్టర్ అన్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్ ,కార్యదర్శి గుండేటి వెంకట రాములు, గౌరవ సలహాదారులు కనుకుంట్ల నిర్మల, ,తదితరులు పాల్గొన్నారు

# స్వయం ఉపాధి పై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలి...

***వివేకానంద నగర్ లో ఏరువాక పాన్ షాప్ ను ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...***



**కూకట్ పల్లి, ఆగస్ట్ 23(వార్తాప్రభ):** ఉద్యోగులపై ఆధారపడకుండా ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి పై దృష్టి సారించాలనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. కూకట్ పల్లి వివేకానంద నగర్ కాలనీలో మిత్రుడు రిజ్వాన్ ఏర్పాటుచేసిన ఏరువాక పాన్ మహల్ ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ ఒకరిపై ఆధారపడకుండా స్వయం ఉపాధిని ఎంచుకొని వ్యాపారం చేస్తూ జీవనోపాధిని సాగించడం సమాజానికి ఆదర్శప్రాయమని అభినందించారు. అలాగే కష్టపడి పనిచేసి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని,రిజ్వాన్ మరింత విజయవంతంగా ఎదగాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆశీర్వదించారు.

# ఎడిటోరియల్

## ఖర్గేతో వైసీపీ ఎంపీ... వ్యూహాలు ఉన్నాయా ?

ఏపీ రాజకీయాల్లో చాలా జరుగుతూంటాయి. నిజానికి దేశ రాజకీయాల్లోనే తెలుగు రాజకీయాలు వెరీ స్పెషల్ అని అంటారు. మొదటి నుంచి తెలుగు రాజకీయాలు పవర్ ఫుల్ గా సాగుతాయి అని అన్నది విశ్లేషణ. ఇదిలా ఉంటే జాతీయ స్థాయిలో ఏ పరిణామం జరిగినా దాని పర్యవసానాలు తెలుగు రాజకీయాల్లో ప్రతిబింబిస్తూంటాయి. మరీ ముఖ్యంగా ఏపీ పాలిటిక్స్ రూటే సెపరేట్ అని కూడా అంటారు. ఇక ఉప రాష్ట్రపతి ఎన్నికలు జాతీయ స్థాయిలోనే కాదు ఏపీలోనూ కాక రేపుతున్నాయి. తెలుగు బిడ్డ సెంటిమెంట్ కూడా పెద్ద ఎత్తున చర్చకు వస్తోంది. ప్రాంతీయ పార్టీల స్టాండ్ సైతం బిగ్ డిబేట్ కి దారి తీస్తోంది.ఒక వైపు నువ్వా నేనా అన్నట్లుగా ఉప రాష్ట్రపతి ఎన్నికలు ఎన్డీయే ఇండియా కూటమిల మధ్య సాగుతున్నాయి. దక్షిణాది రాష్ట్రాల మీద ఫోకస్ పెడుతూ ఈ ఎన్నికల వ్యూహాలు ఉన్నాయి. అంతే కాదు తెలుగు రాజకీయ పార్టీల మీద సైతం ప్రభావం చూపిస్తున్న నేపథ్యంలో సడెన్ గా వైసీపీకి చెందిన రాజ్యసభ సభ్యుడు, అధినేత జగన్ సొంత జిల్లాకు చెందిన మేడ రఘునాథరెడ్డి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గెని కలసి వచ్చారు. ఇది జాతీయ స్థాయిలోనే కాదు తెలుగు రాజకీయాల్లో ప్రకంపనలు పుట్టించింది. వైసీపీ అధినేత జగన్ కి మరో ఎంపీ షాక్ ఇస్తున్నారు అన్న చర్చ కూడా సాగుతూ వచ్చింది.అయితే అలాంటిది ఏదీ లేదని ఎంపీ మేడ రఘునాథరెడ్డి సొంతంగా వీడియో బైట్ ని రిలీజ్ చేసి మీడియాకు వదిలారు. తాను ఎప్పటికీ జగన్ కి విధేయుడిని అన్నారు. తన రాజకీయ జీవితంలో వైసీపీని వీడీది లేదని పక్కాగా చెప్పారు. తనకు ఎంతో కాలంగా మల్లికార్జున ఖర్గె తెలుసు అని ఆయనను అందుకే మర్యాదపూర్వకంగా కలిశాను అని చెప్పారు. అయితే ఎంత ఖర్గెతో పరిచయం ఉన్నా ఇది సమయం సందర్భం కాదని తెలిసి మేడ ఎందుకు కలిశారు. ఈ విధంగా కలిస్తే రాజకీయ రచ్చ పీక్స్ లో ఉంటుంది అన్నది ఆయనకు తెలియదా అన్న చర్చ కూడా అంతా సాగుతోంది.ఇక మేడ వెళ్ళి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిని కలిశారు. అయితే ఈ విషయంలో మొదట జగన్ కి ఎంపీ షాక్ ఇచ్చారు అని ఒక సెక్షన్ ఆఫ్ మీడియా ప్రచారం చేస్తూ వచ్చింది. అయితే లేటెస్ట్ గా మరో ప్రచారం సాగుతోంది. జగన్ కి తెలియకుండా ఎంపీ మేడ వెళ్ళరని అది జరిగేది కాదన్నది ఆ ప్రచారంలోని సిసలైన మ్యాటర్. అంటే జగన్ ఆయనను స్వయంగా కాంగ్రెస్ పెద్దల వద్దకు పంపించారని అంటున్నారు. అలా కాంగ్రెస్ వైపు నుంచి వ్యతిరేకత రాకుండా చూసుకోవడానికి జగన్ మార్క్ మాస్టర్ ప్లాన్ ఇదని ప్రచారం చేస్తున్నారు.

## డిజె సౌండ్ వద్దు సన్నాయి మేళం ముద్దు



**జగ్గయ్యపేట ఆగష్టు 23 (వార్తప్రభ)**గణేష్ ఉత్సవాల్లో నానాటికి పెరుగుతున్న శబ్ద కాలుష్యాన్ని నియంత్రించవలసిన అవసరం ఎంతైనా ఉందని సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు ఆయన మండప నిర్వాహకులను ఒక బహిరంగ ప్రకటనలో కోరారు. కొంతమంది మండప నిర్వాహకులు ఆచరిస్తున్న విధానాలు, ఆధునిక పద్ధతులు సాంప్రదాయ విలువల నుండి వైదొలిగి పర్యావరణ హానికి దోహదం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా డిజె సౌండ్ సిస్టమ్స్ అధికంగా ఉపయోగించడం వల్ల శాంతికి విఘాతం కలగడమే కాకుండా వృద్ధులు మరియు పిల్లలు తీవ్ర ఆరోగ్య సమస్యలకు గురౌతున్నారని తెలిపారు. కరోనా ప్రభావం వల్ల ఇప్పటికే గుండె సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు . డిజె సౌండ్ సిస్టం బదులు సాధారణ మైకులు వినియోగించాలని, పెద్దపెద్ద విగ్రహాలకు బదులుగా మట్టితో చేసిన విగ్రహాలు వినియోగించాలని, ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. పండుగ యొక్క సాంస్కృతిక మరియు మతపరమైన ప్రాముఖ్యతను గౌరవిస్తు, పర్యావరణ అనుకూలమైన మరియు సామాజిక బాధ్యతతో జరుపుకునేలా చూడాలని నిర్వాహకులకు విజ్ఞప్తి చేసారు. ఈ విషయం పై సంబంధిత ఆదికారులు దృష్టి సారించాలని కోరారు. రాత్రి 10 గంటల తరువాత ఎటువంటి మైక్ లకు అనుమతి ఇవ్వరాదని కోరారు.

## పరిచయాలు జాగ్రత్త!!



బాగుంటే పరిచయాలు
వెదజల్లును పరిమళాలు
పౌర్ణమి నాటి వెన్నెల్లా
సౌరు యేరు పరుగుల్లా
పదిలపరచు కోవాలోయ్!
ప్రతిదినమూ గుండెల్లో
అజాగ్రత్త లేకుండా
చెక్కుకొమ్ము తలపుల్లో
కాకూడదు పరిచయాలు

భువిలో చిన్నాభిన్నము
కాపాడుకుంటే చాలు
బ్రతుకుల్లో పదివేలు
బాగుండాలి బంధాలు
విరజిమ్మును అందాలు
విడిపోతే దారుణము
అగును అతలాకుతలము

**గద్వాల సోమన్న,**
యేసుప్రభ,9966414580

## ప్రతి ఒక్కరూ తమతో పాటు ఒక సంచిని తీసుకెళ్లాలి

● జి. జయలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జ్ ఆఫీసర్ ● పారిశుద్ధ్య కార్మికుల వల్లే ఇదంతా సాధ్యమవుతుంది- రాయన భాగ్యలక్ష్మి, నగర మేయర్ ● వర్షాకాలంలో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా వి.ఎం.సి ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది ● వి ఎమ్ సి కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం







**విజయవాడ పశ్చిమ ఆగస్టు 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆధ్వర్యంలో, సర్కిల్ 1 ఆఫీస్ చిట్టినగర్ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అండ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ టు గవర్నమెంట్, (ల్యాండ్ అండ్ డిఎం, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్) రెవెన్యూ మరియు ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ ఆఫీసర్ జి. జయలక్ష్మి, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ కమిషనర్ ఆఫ్ లాండ్ అడ్మినిస్ట్రేషన్ అండ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ ఆఫీసర్ జి. జయలక్ష్మి మాట్లాడుతూ, వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, విజయవాడ నగరపాలక సంస్థ చేస్తున్న చర్యలు ప్రశంసించదగ్గ విషయమని, ఒకవైపు నగరంలో డీసిల్టింగ్, వర్షపు నీరు రోడ్డుపైన నిల్వ ఉండకుండా మొన్సూన్ రెస్పాన్స్ టీం, లాంటి ఎన్నో చర్యలు తీసుకుంటున్న విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్, మేయర్ ని అభినందించారు.ప్రతి ఒక్కరూ తమ వద్ద ఒక సంచి ఉంచుకోవాలని, ప్లాస్టిక్ రహిత సమాజానికి తమ వాడే గుడ్డ సంచైన, జ్యూట్ బ్యాగ్ అయినా ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరూ తమ దగ్గర సంచి ఉంచుకొని, బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలను వేయకుండా ఆ సంచిలో వేసి చెత్తబుట్ట ఉన్నచోటలో ఆ సంచిలోని వ్యర్థాలను వెయ్యాలని, తద్వారా కాలువల్లో వ్యర్థాలు వేసే అవకాశం ఉండదని, కాలువలు పూడుకోకుండా ఉంటాయని అన్నారు . ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తే సమాజం మొత్తం, తద్వారా దేశంలో పెను మార్పు సంభవిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విజయవాడ నగరం భౌగోళిక విధానం మిగతా నగరాలలాగ ఉండదని, ఒకవైపు కొండ మరోవైపు కాలువలతో విజయవాడ నగరం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటుందని, అటువంటి నగరం పారిశుధ్య నిర్వహణ లో దేశంలోనే అత్యంత ఉత్తమమైన పురస్కారం సూపర్ స్వచ్ లీగ్ పురస్కారం అందుకున్న అంటే అది సాధారణమైన విషయం కాదని, అది కేవలం పారిశుద్ధ్య కార్మికుల వలనే సాధ్యమైందని అన్నారు. వర్షాకాలమైన రైన్ కోట్లు ధరించుకొని వానలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల శ్రమ లేనిదని అన్నారు. గార్బేజ్ ఫ్రీ సిటీలో సెవెన్ స్టార్ రేటింగ్ వచ్చిందంటే, అది సాధారణమైన విషయం కాదని, దానిని మనం ఇలాగే కాపాడుకుంటూ ఉండాలని, పారిశుధ్య కార్మికులతో మనం సహకరించే వ్యర్థాలను కేవలం చెత్తబుట్టలోనే వేసి కాలువల్లో వేయకుండా కాలువల ప్రవాహానికి అడ్డం రాకుండా చూసుకునే బాధ్యత మనది కూడా ఉందని తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం మాట్లాడుతూ ప్రతినెలా స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమంలో ఒక అంశంతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఈనెల మొన్సూన్ హైజిన్ అంటే వర్షాలు పడిన నైపధ్యంలో మనం ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమం నిర్వహించామని, అందులో భాగంగా... హ్యాండ్ వాష్- క్రిమి కీటకాలు మనకి సోకకుండా వాటి వల్ల మనకు ఎటువంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే కచ్చితంగా అందరూ హ్యాండ్ వాష్ చేయాలని, పూర్తిస్థాయిలో హ్యాండ్ వాష్ ఎలా చేయాలి అన్న అంశంపై అక్కడ డాక్టర్ చే ప్రజలకు హ్యాండ్ వాష్ చేస్తూ చేయిస్తూ అవగాహన కల్పించారన్నారు. అంతేకాకుండా నగరంలో నిరంతరం డీసిల్టింగ్ ప్రక్రియ జరుగుతుందని కాలువల్లో నీటి ప్రవాహం ఆగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ, దోమలను నిర్మూలించడానికి యాంటీ మలేరియాల్ యాక్టివిటీస్ చేస్తున్నారని అన్నారు. అక్కడ ప్రజలకు అవగాహన కల్పించేందుకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ ఎందుకు వాడకూడదు పర్యావరణహితమైన వస్తువులనే వాడాలని, దోమలు ఎలా వృద్ధి చెందుతాయి, వాటిని విజయవాడ నగరపాలక సంస్థ ఎలా నిర్మూలిస్తుంది, అనే అంశంపై స్టాల్స్ ని పెట్టి ప్రత్యేక అవగాహన కల్పించారు. స్వయం సహాయక బృందాలచే గుడ్డ సంచులు వారు చేసిన ఉత్పత్తులను ప్రజలకు తెలియపరిచేటట్టు ప్రత్యేకంగా ఒక స్టాల్ పెట్టారని అన్నారు. వన్ ఎర్త్ వన్ లైఫ్ ఎన్జీవో వారిచే హొమ్ కంపోస్టింగ్, మొక్కల పెంపకం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా మరొక స్టాల్ ఏర్పాటుచేసి ప్రజలకు, విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి. వెంకటనారాయణ, ఇన్చార్జి జోనల్ కమిషనర్ మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, ఎస్టేట్ ఆఫీసర్ ఏ శ్రీధర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ లో గోశాల- మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం ఆగస్టు 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నగరంలో రహదారి ప్రమాదాలు నివారించేందుకు గోశాలను ఏర్పాటు చేశామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం ఉదయం నగరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రాష్ట్ర మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తో కలసి గోశాలను ప్రారంభించి గోమాతలకు పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మచిలీపట్నం నగరంలో రహదారులపై ఆవులు, గేదెలు ఉండటం వలన ప్రజలందరూ చాలా ఇబ్బంది పడ్డారన్నారు. చాలామంది ప్రమాదాలకు గురయ్యారన్నారు.ఒకవైపు పశువులకు గాయాలు అవడమే కాకుండా మరోవైపు మనుషులు కూడా ప్రమాదాలకు గురై దెబ్బలు తగిలి చనిపోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఆవులు, గేదెలు రహదారులపై ఉన్న ప్లాస్టిక్ కవర్లు తదితర పాడైపోయిన వస్తువులను తింటూ అనారోగ్యం పాలవుతున్నాయన్నారు.ఈ పరిస్థితులను అధిగమించేందు కోసం పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యులతో మునిసిపల్, పశుసంవర్ధక శాఖ అధికారులతో కలసి డి.ఎస్.పి నాయకత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేశామన్నారు. వారంతా కలిసికట్టుగా ముందుకు వచ్చి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆవులు, గేదలు కోసం ప్రత్యేకించి ఒక గోశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.రహదారుల్లో ఉన్న ఆవులు, గేదెలను దూడలను అన్నింటిని తీసుకొని వచ్చి గోశాలలో ఉంచి వాటికి కావలసిన గడ్డి, దాణ ఏర్పాటు చేశారన్నారు. ఇకపై యజమానులు బాధ్యత తీసుకొని ఎవరు కూడా రహదారులపై తమ ఆవులు, గేదెలను వదలరాదని, గోశాలకు తరలించాలని, గోశాల నిర్వహణకు అయ్యే ఖర్చులు వారే భరించాలన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ నగరంలో ఆవులు గేదెలు రహదారులపై సంచరించడం వలన రాకపోకలకు చాలా ఇబ్బంది కలిగి ప్రమాదాలు జరిగాయన్నారు. ఈ పరిస్థితులను గమనించిన మంత్రివర్యులు ప్రత్యేక చొరవ తీసుకొని గోశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ గోశాలలో 112 ఆవులు ఉన్నాయన్నారు. ఈ గోశాలలో ఆవులను ఉంచి వాటికి గడ్డి తదితర అవసరాల నిర్వహణ కోసం యజమానులు 200 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. గోశాల ఏర్పాటుతో ప్రజలకు ఇబ్బందులు తొలగిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, కమిటీ సభ్యులు, డి.ఎస్.పి సిహెచ్ రాజా, మునిసిపల్ సహాయ కమిషనర్ గోపాలరావు, కార్పొరేటర్ అనిత, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆధునిక ఆవిష్కరణలకు కేంద్రం భారత్

### కే ఎల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ జి పి సారధి వర్మ









**విజయవాడ పశ్చిమ ఆగష్టు 23:(వార్తా ప్రభ ప్రతినిధి)**విస్తృతమైన పరిజ్ఞానం, యువశక్తి, సాంకేతిక ప్రగతి కలిసిన భారతదేశం ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా మారబోతోందని కె.ఎల్. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.పి సారధి వర్మ అన్నారు. కె.బి.ఎన్. కళాశాలలో కోడ్ స్పార్క్ 2025 పేరుతో నిర్వహించిన 24 గంటల నిర్విరామ హ్యాకథాన్ శనివారం ముగిసింది. బహుమతి ప్రదానోత్స కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వర్మ మాట్లాడుతూ ఏ పరిశ్రమా రాత్రికి రాత్రి ఏర్పడదని, అవి స్వర్గం నుంచి రాలిపడే అపురూప వస్తువులు కావన్నారు. యువత ఆలోచనల్లోని పరిశ్రమలు ఆవిర్భవిస్తాయన్నారు. చిన్న చిన్న ఆలోచనలో భవిష్యత్తులో మహా పరిశ్రమలుగా రూపొందుతాయన్నారు. అంతర్జాతీయ స్థాయిలో నిలబడటానికి నైపుణ్యాలు పెంపొందించుకోవాలని యువతకు సూచించారు. ఈ రోజు ఉన్న టెక్నాలజీ రేపటి సమస్యలకు సమాధానం ఇవ్వలేకపోవచ్చని, ఇందుకోసం స్కిల్ అప్‌గ్రేడేషన్ తప్పనిసరి అన్నారు. మనదేశంలో ఏటా 80కి పైగా హ్యాకథాన్లు జరుగుతున్నట్లు చెప్పారు. త్రికి రాత్రి కోడింగ్ రాయటం మాత్రమే హ్యాకథాన్ ప్రయోజనం కాదని, గొప్ప భవిష్యత్తుకు రూపకల్పన చేసేందుకు ఇది ఆధారంగా నిలుస్తుందన్నారు. సమస్యలు ఉన్న చోట ఆవిష్కరణలు జరుగుతాయన్నారు. సమాజ అవసరాలు, ఆలోచనల పునాదిగా యువతరం ఆవిష్కరణలు చెయ్యాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యం, జిజ్ఞాస, ఆవిష్కరణా శక్తి దేశానికి కొత్త పరిశ్రమల రూపంలో కచ్చితంగా మార్గదర్శకత్వం చేస్తాయన్నారు. దేశంలోని 14 రాష్ట్రాల నుంచి 346 టీమ్స్ 1200 మంది విద్యార్థులు హ్యాకథాన్ లో పాల్గొన్నట్లు చెప్పారు. కెబిఎన్ కళాశాల కమిటీ అధ్యక్షులు ఉసిరిక ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయికి చేరుకోవటానికి యువతరం ఆలోచనలకు పదును పెట్టాలని సూచించారు. కంప్యూటర్స్ విభాగాధిపతి రవీంద్ర ప్రోగ్రాం నివేదిక సమర్పించారు. హిందూ హైస్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, కళాశాల జాయింట్ సెక్రటరీ మాజేటి సురేంద్రనాథ్, గమిని చారిటీస్ అడ్మినిస్ట్రేటర్ మాజేటి సతీష్, కంతేటి సంధ్య శ్రీధర్ (ట్రాన్స్ మీడియా గ్రూప్) సభలో పాల్గొన్నారు. విజేతలకు అతిథులు బహుమతులు అందించారు.

## అన్న క్యాంటీన్లో పేదవారి ఆకలి తీరుస్తున్నాయి- మంత్రి రవీంద్ర



**మచిలీపట్నం ఆగష్టు 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు పేదవాళ్ల ఆకలిని తీరుస్తూ విజయవంతంగా నడుపుతున్నామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం మచిలీపట్నం నగరంలోని మూడు స్తంభాల సెంటర్ వద్ద గల అన్న క్యాంటీన్లో రాష్ట్ర మంత్రివర్యులు దాతల సహకారంతో 75 వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి స్వయంగా ఆ నీటిని త్రాగారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పేదవాళ్ల ఆకలిని తీర్చేందుకు గతంలో తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ప్రారంభించి 5 రూపాయల చొప్పున మూడు పూటలా నాణ్యమైన భోజనం అందించిందన్నారు. గత ప్రభుత్వం అన్న కాంటీన్లను మూసివేసిందన్నారు తిరిగి తమ కూటమి ప్రభుత్వం వచ్చాక అన్న క్యాంటీన్లను పునరుద్ధరించామన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా 5 రూపాయలకే స్వచ్ఛమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు.చాలామంది దాతలు ముందుకు వచ్చి అన్న క్యాంటీన్ల నిర్వహణకు తమ వంతు సహాయం అందిస్తున్నారన్నారు. నగరంలోని వైద్యులు ధన్వంతరి తమ వంతు సహాయంగా గత సంవత్సరం లక్ష రూపాయలు, ఈ సంవత్సరం కూడా మరొక లక్ష రూపాయలు అందించారన్నారు. ప్రస్తుతం వారి మనవడు డాక్టర్ బి.వి. వివేక్, డాక్టర్ వైష్ణవిల వివాహ సందర్భంగా ముందుకు వచ్చి అన్న క్యాంటీన్లో 75 వేల రూపాయల వ్యయంతో ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సహాయ కమిషనర్ గోపాల్ రావు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపిచంద్, వైద్యులు ధన్వంతరి, వివేక్, వైష్ణవి తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి

### మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ




**మచిలీపట్నం :ఆగస్టు 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కానూరు పంచాయతీ లోని పెద కానూరు లో కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ ఆధ్వర్యం లో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపు సత్యనారాయణ గ్రామా ప్రజలు , ఉద్యోగు లతో స్వర్ణ ఆంధ్రా – స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సంకల్పానికి ప్రజలందరు కట్టుబడి ఉండాలని, చెత్తను డస్టబీన్ లో వేయాలని,ప్లాస్టిక్ వాడకం నిషేధించాలన్నారు . ఈ కార్యక్రమంలో ఇంట్లో వర్షపు నీటిని నిల్వ లేకుండా చూసుకోవాలని దోమలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమలు వలన డెంగ్యూ వంటి విష జ్వరాలు రాకుండా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ వెంకటేశ్వరరావు , పీత రాము , బొమ్మిడి పెద్ద ఏడుకొండలు, మోపిదేవి కృష్ణ మూర్తి , బుక్ కీపర్లు, ఆశ వర్కర్స్ , అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో కొత్త పార్కులను అభివృద్ధి చెయ్యండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరంలో కొత్త పార్కులను అభివృద్ధి చెయ్యాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఎంజి రోడ్, బృందావన్ కాలనీ, ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో కొత్త పార్కులను ఎల్ బి ఎస్ నగర్, ఎస్ సి కాలనీ, వాంబే కాలనీ లో బి, జి, ఎఫ్ బ్లాక్ ల వద్ద కొత్త పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించబోతున్నారని, కాలుష్యాన్ని తగ్గించే విధంగా పార్కులో మొక్కలను ఏర్పాటు చేసే విజయవాడలో మొక్కల శాతాన్ని పెంచమన్నారు.నగరంలోని మొక్కలను లేని డివైడర్లలో మొక్కలు పెట్టాలని, కాలుష్యం తగ్గించే విధంగా రోడ్లకి ఇరువైపులా మొక్కలను నాటే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఆంధ్ర కేసరి జయంతి ఉత్సవాలు.

## ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కి ఘన నివాళు లు- మార్కెట్ యార్డ్ చైర్మన్.



**మచిలీపట్నం ఆగస్టు 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి ఉత్సవాలు మార్కెట్ యార్డ్ నందు మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె వెంకట దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె వెంకట దుర్గాప్రసాద్ నాని ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రసిద్ధ స్వాతంత్ర సమరయోధుడు ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి నిరుపేద కుటుంబంలో పుట్టి వారాలు చేసుకుంటూ చదువుకొని ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి అయ్యారని ప్రత్యేక రాష్ట్ర సాధనలో నిర్ణయాత్మక పాత్ర పోషించారని మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకీ కి ఎదురుగా నిలబడి గుండెనుంచి ఆయన ధైర్యసాహసాలకు మెచ్చి ఆయనను ఆంధ్ర ప్రజలు ఆంధ్ర కేసరిగా పేరు పొందారని అన్నారు. లండన్ వెళ్లి బారిష్టర్ చదవడం మద్రాసు నందు ఆ సమయంలో తెలుగువారిలో కేవలం ఈయన మాత్రమే బారిష్టర్ అయి ఉండటం నిజంగా గర్వకారణం అని, ఆయన ఎన్నో కేసులని న్యాయంగా వాదించారని, అలాంటి న్యాయవాద వృత్తిలో ఆయన చాలా పేరు సంపాదించి కూడా లాభదాయకమైన న్యాయవాద వృత్తిని వదిలి స్వరాజపత్రికకు సంపాదకత్వం చేపట్టటం ఆయన గొప్పతనం అని, ఏదైనా అలజడి గాని కల్లోలం గాని జరిగినప్పుడు ప్రజలను ఓదార్చేందుకు అక్కడ పర్యటించేవారని, 1953 ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు తొలి ముఖ్యమంత్రి అయిన ఆయన ముందుగా తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపన కృష్ణానదిపై బ్యారేజ్ నిర్మాణం అదే విజయవాడలో ఉన్న ప్రకాశం బ్యారేజీ అలాగే అనేక సేద్యపు నీటి ప్రాజెక్ట్ నిర్మాణం చేయడం వలన ఈ రోజు మన ప్రాంతం వ్యవసాయం చాలా అభివృద్ధిలో ఉందన్నారు ఆయన పేరున ఒక జిల్లా ఏర్పాటు చేయటం మనకు ఎంతో గర్వకారణం అన్నారు గాలితోనైనా పోట్లాడే స్వభావం కలవాడు ప్రకాశం అని, ప్రమాదాలు ఉన్నచోట ప్రకాశం ఉంటారని అలాంటి ఎంతో గొప్ప పేరు సంపాదించారు. ఆయనను ఈ జయంతి రోజున తలుచుకుని ఆయన బాటలో ధైర్యంగా దేశం కోసం నిలబడే విధంగా ప్రస్తుతం మనమందరం నిలబడి ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ , మాజీ ఎంపిపి కాగిత వెంకటేశ్వరరావు , క్లస్టర్ ఇంచార్జ్ తలారి సోమశేఖర్ , మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్ దావు శ్రీనివాసరావు , చోడవరపు ప్రసూన, కంచర్లపల్లి వెంకట రామారావు, సూపర్వైజర్ శ్రీనివాస్ రావు ,ఆఫీసు సిబ్బంది పలువురు ప్రముఖులు నాయకులు పాల్గొన్నారు.

# వైద్యుడు నిర్లక్ష్యంతో వ్యక్తి మృతి

## హాస్పిటల్ వద్ద బంధువుల ఆందోళన





**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 23 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లిలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ వైద్యుడి నిర్లక్ష్యంతోనే వ్యక్తి చెందాడని అత్త, బంధువులు హాస్పిటల్ ఎదుట శనివారం ఆందోళనకు దిగారు. సేకరించిన సమాచారం ప్రకారం కొండపల్లికి చెందిన దావూద్ ఇబ్రహీం (41) ఆటోడ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి గురువారం రాత్రి ఛాతిలో నొప్పిగా అనిపించడంతో స్థానికంగా ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చేరాడు. అతనికి ఈసీజీ తీసి గ్యాస్ట్రిక్ నొప్పి అని ఇంజక్షన్ చేసి పంపేశాడు. మళ్లీ చాతి నొప్పి రావడంతో శుక్రవారం ఉదయం అతన్ని బంధువులు విజయవాడలోని ఓ ప్రముఖ హార్ట్ హాస్పిటల్ లో చేర్పించారు. అక్కడ ఐసీయూలో ఉంచి చికిత్స ప్రారంభించిన వైద్యులు 48 గంటలు గడిస్తే కానీ చెప్పలేమన్నారు. శనివారం ఉదయం ఇబ్రహీం మృతి చెందగా బంధువులు ఇంటికి తీసుకొచ్చారు. స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ వైద్యుడు ఈసీజీలో తేడా ఉందన్న విషయాన్ని చెప్పకుండా నిర్లక్ష్యం వహించడం వల్లే ఇబ్రహీం మృతి చెందాడని ఆందోళన చేపట్టారు. ముందే ప్రమాదకరమని చెబితే విజయవాడ హాస్పిటల్ తీసుకెళ్లి బ్రతికించే కొనే వాళ్ళమని బంధువులు వాపోయారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి మృతుడి బంధువులకు సర్ది చెప్పారు.

# దసరా ఉత్సవాల్లో హెూల్డింగ్స్ పై ప్రత్యేక దృష్టి

## ప్రమాద రహితంగా హెూల్డింగ్స్ ఏర్పాటు పై అధికారుల స్వీయ పరిశీలన



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాబోయే దసరా ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు అన్ని విభాగాల అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు. విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ప్రాంతం లో జరాగోబోయ్ దసరా మహెూత్సవములు2025 కి హెూల్డింగ్ పాయింట్ లను అమ్మవారికి వచ్చే భక్తులు ఇబ్బంది కలగకుండా హెూల్డింగ్స్ క్యూలైన్లను ఎలా ఏర్పాటు చేయాలనే అంశంపై, పార్కింగ్ ప్రదేశం గురించి అధికారులు క్షేత్ర స్థాయిలో శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సబ్ కలెక్టర్ కె.చైతన్య , విజయవాడ వెస్ట్ తహశీల్దార్ ఎస్కె ఇంతియాజ్ పాషా, అలాగే కృష్ణలంక సర్కిల్ ఇన్స్పెక్టర్ పలువురు సిబ్బంధి , వి ఎమ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# చేజర్లలో టంగుటూరి ప్రకాశం పంతులుకి ఘన నివాళి

## చిత్రపటానికి పూలమాల వేసిన చేజర్ల తహశీల్దారు బి.మురళి



**చేజర్ల ఆగస్టు 23 (వార్తాప్రభ)** స్థానిక తహశీల్దారు కార్యాలయం లో శనివారం స్వాతంత్ర్య సమర యోధుడు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153 వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.చేజర్ల తహశీల్దారు బి.మురళి మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి కష్టపడి చదువుకుని మద్రాస్ ప్రెసిడెన్సికి ప్రధానమంత్రిగా పనిచేసి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించారని అలాగే సైమన్ కమిషన్ కు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో తుపాకీ గుండెకు గుండెను చూపి ధైర్య సాహసాల తో పోరాటం చేసి ఆయన ఆంధ్రకేసరి అయ్యారని అటువంటి మహానుభావులను గుర్తు చేసుకోవడం చాలా సంతోషకరమని నేటి తరానికి ఆయన గురించి తెలియజేయా లని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఆఐ సతీష్ తో పాటు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ ఎన్టీటిపిఎస్ లో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛదివస్



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 23(వార్తా ప్రభ ప్రతినిధి):**డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రము లోనీ కాలనీలలో మరియు డి. ఎ. వి పాఠశాల నందు స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛదివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా చీఫ్ ఇంజినీర్ పి. శివ రామాంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్ంగా ఆయన ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే అత్యంత పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ప్రపంచ వాతావరణ మార్పు కొన్ని అంటు వ్యాధుల సంభవనీయతను పెంచింది వాతావరణ మార్పు ద్వారా వ్యాప్తి చెందే అంటు వ్యాధులలో ఉదాహరణకు, డెంగ్యూ జ్వరం , మలేరియా , చికెన్ గున్యా వ్యాధులు ఉన్నాయని తెలిపారు. వాతావరణ సంబంధిత ఆహారం-బోర్న్ మరియు నీటి ద్వారా వచ్చే వ్యాధుల సంభవనీయత పెరిగింది. వాతావరణానికి సున్నితంగా ఉండే అంటు వ్యాధులను వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధులు దోమలు, పేలు మొదలైన వాటి ద్వారా సంక్రమించేవి, నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు వైరస్లు లేదా నీటి ద్వారా బ్యాక్టీరియా ద్వారా సంక్రమించేవి మరియు ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధులు. (ఆహారం ద్వారా వ్యాధికారకాల ద్వారా వ్యాపిస్తాయి. ఈ వ్యాధులు మరియు వాటి వెక్టర్ల యొక్క విస్తరిస్తున్న భౌగోళిక పరిధి మరియు కాలానుగుణత కారణంగా వాతావరణ మార్పు ఈ వ్యాధుల పంపిణీని ప్రభావితం చేస్తుంది. వాతావరణ మార్పు మానవ ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ఇతర మార్గాల మాదిరిగానే, వాతావరణ మార్పు అంటు వ్యాధుల నిర్వహణలో ఉన్న అసమానతలు మరియు సవాళ్లను పెంచుతుంది. అందరిచేత స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛదివస్ ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమ సంధాన కర్తగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సేఫ్టీ యమ్. నాగబాబు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్స్ డా.యన్.టి.టి.పి.యస్ కె.వి. నాగేశ్వరరావు, వెంకటరావు, పి. అనురాధ, మల్లికార్జునరావు, ప్రభాకర్, కృష్ణారావు, ఉమామహేశ్వరరావు, రమణమూర్తి గోపాల్, డీప్యూటీ సెక్రటరీ పి. శ్రీదేవి, జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) కృష్ణ మోహన్, డి.ఎఫ్.ఓ బి.యల్.పి.శాస్త్రి, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ పి. వెంకటేశ్వరరావు, అధికారులు,ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు యూనియన్ మరియు అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ బ్యాట్ కోసం వెళ్లి సహస్రను హత్య చేసిన బాలుడు

## సీపీ అవినాష్ మహంతి.







**కూకట్ పల్లి ఆగస్టు23 (వార్తాప్రభ):** కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఐదు రోజుల క్రితం జరిగిన బాలిక సహస్ర హత్య ( సహస్ర మర్డర్) కేసును ఛేదించిన పోలీసులు ఈ కేసులో విస్తుపోయే విషయాలు వెల్లడించారు. క్రికెట్ బ్యాట్ ( క్రికెట్ బ్యాట్)ను దొంగిలించేందుకు వెళ్లి వస్తుండగా.. బాలిక చూసి అరవడంతో హత్యకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు. ఓటీటీ ప్లాట్ ఫామ్స్ లో క్రైమ్ సీన్స్ చూసే బాలికను హత్య చేసినట్లు తేల్చారు. సహస్ర హత్య కేసులో బాలుడు సైకోలా ప్రవర్తించినట్టు అతను రాసుకున్న నోట్స్, ప్రవర్తించిన తీరును బట్టి అర్థం అవుతుందని, పోలీసుల విచారణలో పక్కా ప్రొఫెషనల్ క్రిమినల్ గా వ్యవహరించిన బాలుడు.హత్య చేసి ఆధారాలు మాయం చేయడం నేర్చుకున్నట్లు స్పష్టం అవుతుంది. సంచలనం సృష్టించిన ఈ కేసుకు సంబంధించి సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి , ఇతర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి వెల్లడించారు. ఈనెల 18న ఉదయం సహస్ర హత్య జరిగిందని, ఈ కేసులో 3 రోజుల వరకు పెద్దగా క్లూస్ ఏమీ దొరకలేదని, ఎలాంటి పురోగతి కనిపించలేదన్నారు. ఈ కేసులో కొంతమందిని అనుమానితులుగా గుర్తించి ఆ దిశగా విచారణ చేపట్టగా హత్య జరిగిన రోజు, ఆ ఇంటి గోడ సమీపంలో ఓ బాలుడు తచ్చాడినట్లు పక్క ఇంట్లో ఉండే బాలుడు ఇచ్చిన సమాచారంతో ఈ కేసును లోతుగా దర్యాప్తు చేపట్టమన్నారు. సహస్రను పక్క ఇంటిలో ఉన్న 14 ఏళ్ల బాలుడు మర్డర్ చేసినట్లు తేలిందన్నారు.సహస్ర ఇంట్లో ఉన్న క్రికెట్ బ్యాట్ తో మృతురాలు తమ్ముడు, హత్యకు పాల్పడ్డ బాలుడు క్రికెట్ ఆడుకునే వారని, తనకు ఇవ్వమంటే ఇవ్వలేదని, స్ట్రోక్ బాగున్న ఆ బ్యాట్ ను ఎలాగైనా దొంగలించాలని అనుకున్నాడని తెలిపారు. ఇందుకోసం పక్కాగా ప్లాన్ చేసుకున్నాడని, ఎలా దొంగతనం చేయాలి, ఎవరైనా చూస్తే అక్కడి నుంచి ఎలా తప్పించుకోవాలి, క్లూస్ దొరకక కుండా ఏం చేయాలి అనేది నెల రోజుల క్రితమే స్క్రిప్ట్ సిద్ధం చేసుకున్నట్లు తమ విచారణలో తేలిందని సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. అనుకున్న విధంగా ఈనెల 18న ఉదయం పక్కింటిలోని ఇంట్లోకి చొరబడి బ్యాట్ దొంగతనం చేసి తీసుకుని వస్తుండగా బాలిక సహస్ర చూడడంతో తన వెంట తీసుకువెళ్లిన కత్తితో బాలికను ఇష్టం వచ్చిన విధంగా పొడిచి చంపాడు.అనంతరం అక్కడే మర్డర్ చేసిన కత్తిని కడిగేసి, టెర్రస్ గోడ దూకి తన ఇంటిలోకి వెళ్లి రక్తపు మరకలు అంటిన బట్టలను వాషింగ్ మెషిన్ లో వేశాడని, అనంతరం మళ్లీ అదే ప్రాంతంలో ఏమీ తెలియనట్టు తిరగాడని సీపీ తెలిపారు. ఓ బాలుడి ఇచ్చిన సమాచారంతో దర్యాప్తు చేపట్టగా దర్యాప్తును పక్కదారి పట్టించేలా లేని విషయాలు చెప్పాడన్నారు. పక్కా ఆధారాలతో ఈ కేసును ఛేదించామని అన్నారు. మర్డర్ కు పాల్పడిన చోట క్లూస్ దొరికాయని, స్క్రిప్ట్ ప్రకారమే ఇదంతా చేశాడన్నారు.

**కొత్త తరహా సైబర్ మోసం.. 'పెళ్లికి రండి' అంటూ మొబైల్ కి లింక్**

ఓటీటీలు, మిస్టరీ సినిమాలు చూసే ఇదంతా చేశాడని అన్నారు. ఈ విషయం బాలుడి తల్లిదండ్రులకు కూడా తెలియదని, మర్డర్ జరిగిన తర్వాత కాస్త భయం భయంగా ఉన్న బాలుడిని అతని తల్లి నువ్వేమైన చేశావా అని అడిగితే రెండవ రోజు నువ్వే పట్టించేలా ఉన్నావని అన్నాడని ఆమె విచారణలో తెలిపిందన్నారు.మేము డబ్బులు ఇవ్వకుండానే ఓ ఫోన్ కొనుక్కున్నాడని, అదెలా వచ్చింది అంటే సమాధానం చెప్పలేదని తమ దృష్టికి తీసుకు వచ్చినట్లు సీపీ తెలిపారు. అనంతరం బాలుడిని ప్రశ్నించడంతో నిజం అంగీకరించినట్టు తెలిపారు. బ్యాట్ కొనీయమని అడగాలంటే ఫ్యామిలీ మొత్తం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని అందుకే దొంగతనం చేసేందుకు సిద్ధమైనట్లు బాలుడు విచారణలో వెల్లడించినట్లు సీపీ వెల్లడించారు. సహస్ర హత్య కేసులో నిందితుడైన బాలుడిని జువైనల్ హెూంకు తరలించారు పోలీసులు. అంతకుముందు అతడిని జువైనల్ జస్టిస్ బోర్డు ఎదుట హాజరుపరిచారు.

# చేజర్ల పిహెచ్సిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర



**చేజర్ల ఆగస్టు 23 (వార్తాప్రభ)** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఈ నెల 4 వ శనివారం నిర్వహిస్తున్న " స్వర్ణాంధ్ర – స్వచ్ఛఆంధ్ర "లో భాగంగా శనివారం చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు చేజర్ల పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ షేక్ మెహతాబ్ ఆధ్వర్యములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిసరాల పరిశుభ్రత కార్యక్రమము నిర్వహించడ మైనది.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంగయ్య పీహెచ్ఎన్ నవమణి స్టాఫ్ నర్స్ ఫార్మసిస్ట్ ల్యాబ్ టెక్నీషియన్ ఆరోగ్య కార్యకర్త వై.శివశంకర్ పాల్గొన్నారు.

# ' విశ్వకర్మ కాలనీలో ముచ్చటగా మూడవసారి అమావాస్య అన్నదాన కార్యక్రమము"





**కుత్బుల్లాపూర్ ఆగస్టు 23 (వార్తాప్రభ)** : సూరారం విలేజ్, విశ్వకర్మ కాలనీల శ్రావణమాస అమావాస్య సందర్భంగా శనివారం శ్రీవిరాట్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం తరపున అధ్యక్షులు పొలిగారం క్రిష్ణమాచా ర్యులు దంపతులు సమేతముగా విశ్వకర్మ భగవానునికి పూలమాల వేసి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలనీ అధ్యక్షులు కె. శ్రీనివాస రెడ్డి, సెక్రెటరీ వి. సదానందం, కుల బాంధవులు ఆలూరి శేషాచారి, దయాకర్ చారి, అతిధులుగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాలనీలో విశ్వకర్మ భగవానుని విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం ముచ్చటగా మూడవ సారి పేదలకు, కులబంధువులకు అన్నదానం నిర్వహించారు. అధ్యక్షులు కృష్ణమాచారిని పలువురు కొనియాడారు. కుల బాంధవులను ఉద్దేశించి అధ్యకక్షులు క్రిష్ణమాచారి మాట్లాడుతూ... ఎవరైనా సరే తమవంతుగా అన్న దానము చేయదలచిన వారు శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘమును సంప్రదించినచో అవకాశం ఇవ్వబడునని తెలిపారు. కార్యక్రమము విజయ వంతము చేయుటలో సహకరించిన సంఘ సభ్యులు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# పవిత్ర సంఘం ఘాట్ వద్ద పారిశుద్ధ్య పనులు

## పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 23(వార్తా ప్రభ ప్రతినిధి):** ఇటీవల కృష్ణా నదికి వచ్చిన వరదల వలన పవిత్ర సంఘం ఘాటు వద్ద చెత్తాచెదారం పేరుకుపోయింది. కనీసం స్నానాలు చేసుకునే వీలు లేకుండా అధ్వానంగా తయారైంది పవిత్ర సంఘం ఘాట్. దీంతో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు ఆదేశాలతో మున్సిపల్ పారిశుద్ధ సిబ్బంది పవిత్ర సంఘం ఘాట్ వద్ద పారిశుధ్య పనులు నిర్వహించారు. వ్యర్ధాలను తొలగించారు. మున్సిపల్ చైర్మన్ స్వయంగా దగ్గరుండి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. వీలేనంత త్వరగా ఘాటు మొత్తం శుభ్రం చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పులి దాస్, షేక్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశంపంతులు జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్ర రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి, ఆంధ్ర కేశరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని శనివారం తేదీన నగర పోలీస్ కమీషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత టంగుటూరి ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాల వేసి, పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ పోలీస్ కమిషనర్ కె.జి.వి. సరిత మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమర యోధునిగా, న్యాయవాదిగా, రాజకీయవేత్తగా, రచయితగా, సంపాదకీయునిగా, రాజనీతిజ్ఞునిగా రాణించిన విశేష ప్రతిభాశాలని కొనియాడారు.స్వాతంత్ర్య ఉద్యమంలో సైమన్ కమీషను భారతీయులపై కాల్పులు జరపగా, వారికి ఎదురు నిలిచి తన గుండెలు చూపిన ధీరుడు, ధైర్యశాలి టంగుటూరి ప్రకాశం పంతులని, అప్పటి నుండి ప్రజలంతా ఆయన్ని 'ఆంధ్ర కేశరి'గా కీర్తించారన్నారు. పేద కుటుంబంలో పుట్టిన ప్రకాశం పంతులు , ఎంతో కష్టపడి, వారాల అబ్బాయిగా ఉన్నత చదువులు చదివి, స్వశక్తితో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగారన్నారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరితతోపాటు, పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జ్యేష్ఠ విమలా దేవికి అల్తాఫ్ బాబా నివాళులు



**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 23(వార్తా ప్రభ ప్రతినిధి):**మైలవరం మాజీ శాసన సభ్యుడు జ్యేష్ఠ రమేష్ బాబు మాతృమూర్తి విమలా దేవికి సూఫీ మత గురువు అల్తాఫ్ బాబా నివాళులర్పించారు. కొద్ది రోజుల క్రితం విమలాదేవి వయో భారంతో మృతి చెందారు. జి.కొండూరు మండలం కుంటముక్కల గ్రామం స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్ బాబు, ఆయన కుమారుడు శ్రీనాథ్ లను శనివారం అల్తాఫ్ బాబా కలిసి పరామర్శించారు.

# రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ఏఎంసీ చైర్మన్ యారవ, వైస్ చైర్మన్ పాలపర్తి



**కనిగిరి ఆగస్టు 23 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అందజేసిన గొడుగులను, ఫ్లాస్కులను రైతులకు పామూరులో శనివారం కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. వర్షాలకు రైతులు పొలాల వద్ద ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర రైతులకు గొడుగులు పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పామూరు సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, వేమూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు-సూపర్ హిట్...!





కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ వరుసగా నెరవేర్చుకుంటూ వస్తోంది. దానిలో భాగంగా ఈనెల 15వ తేదీన ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు పథకం సూపర్‌డూపర్ హిట్ అయింది. ఈ పథకం ఇంతగా విజయవంతం అవుతుందని ఎవరూ ఊహించలేదు. ఎవరూ ఊహించనంతగా పథకం విజయవంతం అవడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుచూపే కారణమని చెప్పవచ్చు. ఎందుకంటే..ఆయన ఈ పథకం అమలుకు తొందరపడలేదు. ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతోన్నఫ్రీబస్సు పథకంపై ఏడాదిగా ఆయన తన మంత్రులతో, అధికారులతో చర్చిస్తూనే ఉన్నారు. పథకం అమలుకు ముందు వారిని ఆయా రాష్ట్రాలకు పంపి దానిలోని సమస్యలు, ఇతర లొసుగులను తెలుసుకోమని, దాని ద్వారా ఇక్కడ అటువంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగానే చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలో ఎంత మంది మహిళలు ఉన్నారు..? వారిలో రోజుకు ఎంత మంది ప్రయాణాలు చేస్తారు..? ఎన్ని బస్సులు ఉన్నాయి..? వాటిలో ఏయే బస్సుల్లో అనుమతించాలి..? ఇతర సర్వీసులకు ఆటంకం కలగకుండా ముందస్తు చర్యలు ఎలా తీసుకోవాలనే దానిపై ఆయన ప్రత్యేక దృష్టిసారించారు. ఎక్కడా ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ముందస్తు చర్యలు తీసుకుని పథకాన్ని పక్కాగా ఆయన అమలులోకి తెచ్చారు. దీంతో..ఇప్పటీ పథకం సూపర్ డూపర్ హిట్ అయింది. వాస్తవానికి ఈ పథకం అమలు చేస్తారనే వార్తలు వచ్చిన వెంటనే పక్కనే ఉన్న తెలంగాణ, కర్ణాటకల పరిస్థితి ఇక్కడా ఉంటుందని మెజార్టీ ప్రజలు ఊహించారు. తెలంగాణలో ఈ పథకం అమలులోకి వచ్చినప్పుడు బస్సులో సీట్ల కోసం మహిళలు కుస్తీలు పట్టారు. ఇది ఒకరోజో..రెండు రోజులో కాదు...దాదాపు ఇప్పటికీ అదే సీన్ కనిపిస్తోంది. ప్రభుత్వ ముందస్తు ఏర్పాట్లు లేకపోవడం దీనికి కారణం. కర్ణాటకలోనూ అదే పరిస్థితి. అయితే..ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఎటువంటి గందరగోళ పరిస్థితులు లేవు. రోజుకు సుమారు 15లక్షలకు పైగా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారు. పథకం అమలులోకి వచ్చిన తరువాత రోజు రోజుకు మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగిపోతోంది. పల్లెవెలుగు, అల్ట్రాపల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, అల్ట్రా ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నారు. దీంతో మహిళలు భారీగా దీన్ని ఉపయోగించుకుంటున్నారు. అయితే..ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ఎక్కడా ఎటువంటి ఇబ్బంది కలగడం లేదు. కొంత మంది సామాన్య ప్రజలకు కొన్ని సర్వీసుల్లో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

**చిరునవ్వులు చిందిస్తోన్న మహిళ...!** ముఖ్యంగా ఫ్రీ బస్సుల వల్ల బస్సుల్లో ఆక్యుపెన్సీ రేటు పెరిగి ఇతర బస్సుల్లో భారీగా రద్దీ ఏర్పడుతోంది. దీంతో కొందరికి కొంత మేర ఇబ్బందులు వస్తున్నాయి. అయితే కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సంపూర్ణంగా ఈ పథకం అమలు చేయడంతో మహిళల్లో పూర్తి సంతృప్తి కనిపిస్తోంది. మహిళలు ఎవరైనా..వాళ్లు ఏర్గానికి చెందిన వారికైనా ఫ్రీ బస్సు పథకం వర్తించడంతో వారి మోముల్లో సంతోషం స్పష్టంగా కనిపిస్తోంది. నిన్న కొంతమంది పాత్రికేయులు గుంటూరు బస్సులో ప్రయాణిస్తున్నప్పుడు కొందరు మహిళలను ఫ్రీ బస్సు ప్రయాణం గురించి ప్రశ్నించినప్పుడు ఆనందంతో చిరునవ్వులు చిందించారు. మీకు ఉచితమేగా..అన్నప్పుడు..వాళ్ల మొహాల్లో కనిపించిన ఆనందం మాటల్లో చెప్పలేనిది. స్వల్పమొత్తమైనా..ఉచితంగా ప్రయాణించడం గతంలో ఎప్పుడూ జరగని విషయం. దాంతో వారిలో ఆనందం పొంగిపొర్లతోంది. ఒక కుటుంబంలో ఎంత మంది మహిళలు ఉన్నా..వారంతా ఉచితంగా ప్రయాణించడం.. పెద్దగా ఇబ్బందులు లేకపోవడంతో వారి సంతోషం మరింత రెట్టింపవుతోంది. కాగా..ఈ ఉచిత ప్రయాణంపై ప్రతిపక్ష వైకాపా ఎప్పటిలాగానే విమర్శలు గుప్పించింది. కొంత మంది పార్టీ వారితో ఎస్సీ బస్సుల్లో ప్రయాణిస్తూ తమకు ఉచితబస్సు ఇవ్వడం లేదని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టింది. అయితే..వాళ్లు ఎంత చెప్పినా..ఎన్ని ఆరోపణలు చేసినా..ఇంకేమి చేసినా మహిళలు మాత్రం దాన్ని పట్టించుకోవడం లేదు. ఉచిత బస్సుపై వైకాపా చెప్పే అబద్దాలను వారు నమ్మడం లేదు. దీంతో వైకాపా కూడా ఇక దీనిపై విమర్శలు అనవసరమని ప్రస్తుతానికి సైలెంట్ అయింది. కాగా..కొందరుమహిళలు అసలు పథకం ఎలా అమలు అవుతుందో చూద్దామనుకుని బస్సులు ఎక్కుతున్నారు. కొందరు అవసరం కోసం..కాగా..మరి కొందరు సరదా కోసం వెళుతున్నారు. మొత్తం మీద చంద్రన్న అమలు చేస్తోన్న ఉచిత బస్సు పథకం ఆయన అంచనాలను మించి సక్సెస్ అయిందని చెప్పవచ్చు.

**సి.రాజారెడ్డి సీనియర్ పాత్రికేయులు,. ,కడప**

## ఆశ్రమంలో సేవా కార్యక్రమాలతో ఘనంగా
## యాదగిరి నాయక్ జన్మదిన వేడుకలు







**దుండిగల్ ఆగస్టు 23 (వార్తాప్రభ) :** దుండిగల్ మున్సిపాలిటీ లోని 27వ వార్డ్ గాగిల్లాపూర్ తండా కి చెందిన యాదగిరి నాయక్ జన్మదినం సందర్భంగా శనివారం దుండిగల్ తాండా – 2 , గాగిలాపూర్ తండా రెండు పాఠశాలల విద్యార్థులకు షూస్ పంపిణీ చేసి విద్యార్థులకు స్వీట్స్ అందించారు. అనంతరం విద్యార్థులు యాదగిరి నాయక్ కు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ప్రతీసంవత్సరం కూడా తమ పాఠశాలలకు సహృదయంతో ఏదో ఒక రూపంలో సహాయం చేస్తూ వస్తున్నారని, ఆయనకు తమ పాఠశాల తరఫున ఉపాధ్యాయ విద్యార్థులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా తమ పాఠశాలకు ఇదేవిధంగా సహాయ సహకారాలు అందించే విధంగా భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించేలా ఆశీర్వదించాలని కోరుకుంటున్నామని తెలిపారు. గండిమైసమ్మ పరిధిలో పల్లవి వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు భోజనం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ...యాదగిరి నాయక్ అన్నదానం చేయడం ఎంతో అభినందనీయమని, ఈరోజుల్లో యువత కేకులు కట్ చేస్తూ అనవసర ఖర్చులు చేస్తున్నారని, అలాంటి దుబారా ఖర్చులు చేయకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటదని అన్నారు. అనంతరం కృషి హోమ్స్ అనాధ పిల్లలకు స్నాక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేత



**నిజాంపేట్ ఆగస్టు 23 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/– , ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ని మంజూరు చేయించి శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 129 డివిజన్ కళావతి నగర్ వాసులు ఎస్ మణెమ్మ కి రూ . 52,500/–, 127 డివిజన్ గురుమూర్తి నగర్ వాసులు మొహమ్మద్ ఇషాక్ అహ్మద్ కి 60,000/–, బాచుపల్లి వాసులు సరస్వతి కి రూ 60,000/– మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ... సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి శరగడం నర్సింగ రావు, డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సంతోష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిక్షపతి, కరణ్, చందు, రహీమ్, ఖలీమ్, సురేందర్ రెడ్డి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లుగా సైన్స్ టీచర్ లేక విద్యార్థులు ఇబ్బంది

**బయాలజీ సైన్స్ టీచర్ ఏర్పాటు చేయాలని హెచ్ఎమ్ కు వినతి పత్రం**

**ఈనెల 25న ధర్నా చేయనున్నట్లు తెలిపిన ఎస్ఎంసి సభ్యులు**



**చేజర్ల ఆగస్టు 23 (వార్తాప్రభ)** మండలంలోని నాగుల వెల్లటూరు బి.ఎస్.ఆర్.ఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండేళ్లుగా బయాలజికల్ సైన్స్ టీచర్ లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హెడ్మాస్టర్ మండల విద్యాశాఖ అధికారి జిల్లా విద్యాశాఖ అధికారులకు పలుమార్లు విన్నవించిన ఎటువంటి చర్యలు లేకపోవడంతో తల్లిదండ్రుల మరియు ఎస్ఎంసి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామ పెద్దల సహకారంతో పాఠశాల అభివృద్ధికి సుమారు 4 లక్షలు ఖర్చు చేసినప్పటికీ ఉపాధ్యాయ నియామకం జరగకపోవడంపై తల్లిదండ్రుల నుండి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఆగస్టు 25న పాఠశాలను మూసివేసి ధర్నా నిర్వహించ నున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు శనివారం వినతిపత్రం అందజేశారు.

# స్వర్ణాంధ్ర ను సాధించడమే ముఖ్యమంత్రి లక్ష్యం

**-మంత్రి కొల్లు రవీంద్ర**

**మచిలీపట్నం ఆగస్టు 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్వచ్ఛత సాధన ద్వారా స్వర్ణాంధ్ర సాధించవచ్చని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయమని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం ఉదయం మచిలీపట్నం మండలంలోని పోతేపల్లి గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వర్షాకాలంలో పరిశుభ్రత అనే ఇతివృత్తంతో జరిగిన అవగాహన కార్యక్రమంలో మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తో కలసి పాల్గొని గ్రామంలోని మురికి కాలవల్లో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేశారు.అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీ ఆంజనేయస్వామి గుడి సమీపంలో ఏర్పాటుచేసిన సభా కార్యక్రమంలోమంత్రి, జిల్లా కలెక్టర్, అధికారులు అందరూ కలిసి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గతంలో 1994 నుండి 2004 వరకు పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యమ స్ఫూర్తితో చేపట్టి పారిశుధ్య కార్యక్రమాలను, పచ్చదనం పెంచే కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేశారన్నారు.అంతకుమునుపు సరైన మరుగుదొడ్లు లేక రహదారుల పక్కనే బహిరంగ మలవిసర్జన చేసేవారన్నారు. దేశం మొత్తం మీద ఏ గ్రామంలోనూ మరుగుదొడ్లు లేవన్నారు. నేడు మరుగుదొడ్లు లేని ఇల్లు లేదంటే ఆ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు.ఇదివరకు ఎక్కడ చూసినా సిమెంటు రహదారులే కనపడుతుందేవని, చాలావరకు చెట్లు తగ్గిపోయాయని దాంతో భూగర్భ జలాలు తగ్గిపోయి ఉష్ణోగ్రతలు పెరిగాయన్నారు.ఆ సమయంలో తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడంతో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయన్నారు. చెట్లు నాటడం వలన అందరికీ ఆక్సిజన్ లభించడమే కాకుండా ఉష్ణోగ్రతలు తగ్గుతాయన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి గత సంవత్సరం అక్టోబరు 2 వ తేదీన గాంధీ జయంతి సందర్భంగా నగరంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. నగరంలోని జాతీయ కళాశాల సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ వలన విపరీతమైన దుర్గంధం వస్తు చాలా మంది ప్రజలు అనారోగ్యం పాలయ్యారన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక ఆ డంపింగ్ యార్డ్ లో ఇప్పటివరకు దాదాపు 75 శాతం శుభ్రం చేశామన్నారు. ఇంకా 25 శాతం వచ్చే అక్టోబర్ గాంధీ జయంతి నాటికి శుభ్రం చేసి అక్కడ ఒక పార్కును అభివృద్ధి చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో మూసివేసిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పునరుద్ధరిస్తామన్నారు.నగరపాలక సంస్థకు 2 కోట్ల రూపాయల వ్యయంతో 2 కాంప్యాక్టర్లను కొనుగోలు చేశామని, వాటితో రోజుకు 90 టన్నుల చెత్తను తొలగించే అవకాశం



ఉందన్నారు. ప్రస్తుతం ఒక్కో బండిలో 30 టన్నుల చెత్తను గుంటూరు, విజయవాడ పవర్ ప్లాంట్లకు తరలిస్తున్నామన్నారు.కృష్ణా విశ్వవిద్యాలయం సమీపంలో 13 ఎకరాల స్థలము గుర్తించి పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. వర్షాకాలంలో జ్వరాలు విపరీతంగా ఉన్నాయని, డెంగ్యూ మలేరియా వంటి జ్వరాలు రాకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు మన ఇంటిలో గాని, మన పరిసర ప్రాంతాల్లో గాని నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జాగ్రత్తలు పాటించకపోతే దగ్గు, జలుబు వంటి కాలానుగుణ వ్యాధులు వ్యాధులు వస్తాయన్నారు. ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.మనం ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను తప్పనిసరిగా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు రైల్వే ట్రాక్ వద్ద మురుగునీటి సమస్య ఉందని దాన్ని పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకొని రాగా వెంటనే మంత్రి స్పందిస్తూ ఈ విషయమై రైల్వే డిఆర్ఎం తో కూడా మాట్లాడామని పరిష్కార దిశగా ప్రయత్నిస్తున్నామని, ఇందుకోసం 3 కోట్ల రూపాయల అంచనాలు రూపొందించామని త్వరలో కార్యరూపం దాలుస్తుందన్నారు. పాఠశాలకు కావలసిన స్థలం కూడా కేటాయించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాల బారిన పడకుండా ప్రజలందరూ జాగ్రత్త వహించాలన్నారు. ముఖ్యంగా ఈ వ్యాధులు దోమల వలన వస్తాయని, మన ఇంట్లోనూ, చుట్టుపక్కల పరిసరాల్లో నీరు నిల్వ ఉండటం వలన దోమలు వృద్ధి చెందుతాయన్నారు.

మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమల బెడద ఉండదన్నారు. అంతే కాకుండా మన ఇంట్లో పాత టైర్లు ఉన్నచోట గాని, కొబ్బరి బోండాలు ఉన్నచోట గాని, ఏసీలు ఉన్నచోట గాని, ఫ్రిజ్లు ఉన్నచోట గాని ఉన్న నీటి వలన డెంగ్యూ దోమలు వృద్ధి చెందుతాయన్నారు. ప్రతి శుక్రవారం ప్రభుత్వం డ్రైడేగా ప్రకటించిందని, ఆ రోజున ప్రతి ఒక్కరూ వారి ఇంట్లోని కుండలలో గాని, తొట్లలో గాని ఇతరత్రా ప్రదేశాల్లో గాని ఉన్న నీటిని తొలగించుకొని అన్ని ఆరబెట్టుకుని మరల కొత్తగా నీటితో నింపుకోవాలన్నారు. ప్రభుత్వం వెక్టార్ హై జీన్ యాప్ ని ప్రవేశ పెట్టిందని, ఆరోగ్యశాఖ వారు ఎక్కడైనా నీరు నిల్వ ఉంటే వాటిని ఫోటోలు తీసి ఆ యాప్ లో అప్లోడ్ చేయగానే మున్సిపాలిటీ వారు గానీ పంచాయతీ వారు గానీ వెంటనే ఆ మురికి తొలగించేందుకు తగిన చర్యలు తీసుకుంటారన్నారు. ఈ విషయమై ప్రజలు కూడా అవగాహన కలిగి, వారి చుట్టుపక్కల ఎక్కడైనా మురికి నీరు నిలిచి ఉంటే వెంటనే ఫోటో తీసి ఆ యాప్ లో అప్లోడ్ చేయవచ్చన్నారు. అతి సారా నివారించుటకు వేడినీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు గానీ లేదా నీటిలో కాస్త ఉప్పు కలుపుకొని తాగాలన్నారు. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వస్తువులను ముఖ్యంగా తాగునీటి సీసాలను ఇకపై వాడరాదన్నారు. వాటి వలన చెత్త పేరుకుపోవడమే కాకుండా ఆరోగ్యానికి హానికరమన్నారు.జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ జిల్లాలో 497 గ్రామపంచాయతీలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. స్వచ్ఛతపై అవగాహన కలిగిస్తున్నామని ముఖ్యంగా తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే విధానాలపై పూర్తి స్థాయిలో శిక్షణ ఇస్తున్నామన్నారు.అనంతరం రోజు పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న 5 మంది కార్మికులు ఎర్రం శెట్టి పార్థసారథి, దాసరి మహేష్, సిద్దిరెడ్డి మల్లేశ్వరరావు, ఈరా దుర్గారావు, సిద్ది రెడ్డి దుర్గారావు లను అభినందిస్తూ మంత్రి, జిల్లా కలెక్టర్, అధికారులు కలిసి శాలువలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. తదుపరి పరిసరాల పరిశుభ్రత పై పాఠశాల విద్యార్థులు, అధికారులు, గ్రామస్తులచే అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రివర్యులు ప్రారంభించి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గ్రామంలో పర్యటించారు.తదనంతరం మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్, అధికారులు గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ మొక్కలు నాటారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేసే షెడ్డును పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు గ్రామస్తులను, పంచాయితీ అధికారులను అభినందించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని, యోగ నిరంతరం చేయాలని, యోగా ప్రదర్శన ఇచ్చేందుకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని యోగా శిక్షకులు ఆర్ఎంపి వైద్యులు మల్లికార్జునకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ జే అరుణ జడ్పి సిఈఓ కే.కన్నమ నాయుడు, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, తహసిల్దారు నాగభూషణం, ఎంపీడీవో వెంకటేశు, డి ఎల్ పి ఓ రహమతుల్లా, ఎంఈఓ దుర్గాప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, వివోఏ రామలక్ష్మి, పలువురు గ్రామస్తులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగ మహిళ కు బ్యాటరీ ట్రై సైకిల్ బహుకరణ

**కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , కూటమి నేతలతో కలిసి అందజేసిన టీడీపీ సీనియర్ నాయకులు మైలవరపు దుర్గారావు, బొడ్డుపల్లి శ్రీనివాసరావు**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు చేయూత నందిస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తుంది. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, మచిలీపట్నం వారి సీ .ఎస్. ఆర్ నిధులతో పశ్చిమ లోని వికలాంగులకు ఉపకరణాలను అందజేస్తున్నారు. 44వ డివిజన్, విద్యాధరపురానికి చెందిన దివ్యాంగ మహిళ రూపశ్రీ పుట్టుకతో దివ్యాంగురాలు,తనకి వీల్ చైర్ ను అందించాలని ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా శనివారం కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ,కూటమి నేతలతో కలిసి టీడీపీ సీనియర్ నాయకులు మైలవరపు దుర్గారావు,44 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాసరావు అందజేశారు.ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో సుజనా మిత్రా సిబ్బంది, కూటమి నేతలు పశ్చిమ లోని దివ్యాంగులను గుర్తించి వారికి పరికరాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. నడవలేని స్థితిలో ఉన్న తనకు బ్యాటరీ ట్రై సైకిల్ అందించడంతో దివ్యాంగురాలు రూపశ్రీ ఎమ్మెల్యే సుజనా కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముప్పా వెంకటేశ్వరరావు, కూటమి నేతలు కోగంటి రామారావు, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పుప్పాల భవానీ, దొడ్ల రాజా, తిరుపతి రెడ్డి, కొల్లి దుర్గారావు, సప్పా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారీస్ రాజయోగ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం...



**కూకట్ పల్లి, ఆగస్ట్ 23 (వార్తాప్రభ):**విశ్వ బంధుత్వ దినోత్సవం సందర్భంగా బ్రహ్మకుమారీస్ రాజయోగ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి వివేకానంద నగర్, సుభాష్ భవన్ ప్రాంగణంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా అనేకమంది ప్రాణాలు కాపాడబడతాయని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం వల్ల రక్త దాత ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని, శరీరంలో కొత్త రక్తకణాల ఉత్పత్తి పెరుగుతుందని వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సోదరీమణులు, వివేకానంద నగర్ కాలనీ నివాసులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు,రామ్ దేవ్ రావు వైద్య బృందం, పలువురు స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన సీనియర్ పాతికేయులు విద్యా వెంకట్ ని పరామర్శించిన ఏం.ఎల్.ఏ.



**కూకట్ పల్లి, ఆగస్ట్ 23(వార్తాప్రభ):**సీనియర్ పాత్రికేయులు విద్యా వెంకట్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కూకట్‌పల్లి రాందేవ్ రావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలియగానే కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పి ఎ సి చైర్మన్ పరికపూడి గాంధీ హాస్పిటల్ కి వెళ్లి విద్యా వెంకట్ ని పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక వైద్య సదుపాయాలను వినియోగించి, మెరుగైన వైద్యం అందించి వెంకట్ త్వరగా కోలుకునే విధంగా చూడాలని వైద్యులను కోరారు. ప్రమాదం జరిగిన తీరు చికిత్స విధానం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాందేవరావు ఆసుపత్రి సీఈవో డాక్టర్ యోబ్, నాయకులు పురెందర్ రెడ్డి, ఆనంద్,పాత్రికేయ మిత్రులు రాహుల్, హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట ఆగష్టు 23 (వార్తప్రభ )**ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ప్రతి నెల 3వ శనివారం రాష్ట్రవ్యాప్తంగా ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి.స్వర్ణాంధ్ర 2047 సంకల్పంలో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టణ ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించి, అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు, ఎస్సై రాజు , కౌన్సిలర్లు నకిరకంటి వెంకట్, పేరం సైదేశ్వర రావు మరియు సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్న అవకాశాన్ని ఉపయోగించుకుని పైకెదగాలి

### -జాబ్ మేళాను ప్రారంభించిన తెలిపిన విప్,ఎమ్మెల్యే సౌమ్య



**నందిగామ,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** ఉపాధి ఎంత చిన్నదైన అది ఒక మొదటి మెట్టు గా భావించి వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని అంచలంచలుగా జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గంగిరాల సౌమ్య యువతను కోరారు. శనివారం స్థానిక కాకాని వెంకటరత్నం కళాశాలలో రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారు ఏర్పాటు చేసిన జాబ్ మేళాను ఎమ్మెల్యే సౌమ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం శ్రమించాలి.చిన్న ప్రారంభం నుంచే గొప్ప విజయాలు సాధ్యమవుతాయని అన్నారు.అదేవిధంగా జాబ్ మేళలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి తన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, మున్సిపల్ చైర్పర్సన్ వారి పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రాము తదితర దేశం బట్టి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేసిన ఎమ్మెల్యే



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలోని ఆర్కే ఫంక్షన్ హాల్‌లో కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం మంజూరు చేసిన లైసెన్స్ (గుర్తింపు కార్డులను) అర్హులైన వారికి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం కూలి వర్గాల, కార్మికుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. కల్లుగీత కార్మికులు సమాజంలో కష్టపడి పనిచేసే వర్గం. వారికి గుర్తింపు ఇవ్వడం, వారి హక్కులను రక్షించడం ప్రభుత్వ ధర్మం. ఈ లైసెన్స్ కార్డుల ద్వారా వారికి భవిష్యత్తులో ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు లభిస్తాయి అని పేర్కొన్నారు.అంతేకాకుండా, కల్లుగీత కార్మికుల కోసం ప్రభుత్వం ప్రత్యేక బీమా పథకాలు, ఆర్థిక సాయం, సంక్షేమ చర్యలను తీసుకువస్తోందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతల సీతారామయ్య, వేగినేటి గోపాలకృష్ణ, కర్ల వెంకటనారాయణ, గజ్జి కృష్ణమూర్తి, జిల్లేపల్లి సుధీర్ బాబు, కాకాని బ్రహ్మం, చుంచు రమేష్, వెల్ది శ్రీనివాసరావు, కర్ల కోటేశ్వరి, మురుకుట్ల వెంకటేశ్వరరావు (బొజ్జయ్య, బక్కయ్య) చెరుకూరు జనార్ధన్, కొత్తపల్లి సతీష్, గింజపల్లి గోపి, ఐలపోగు వెంకటేశ్వరరావు, ముండ్లపాటి రాము, కంచేటి రమేష్, తాటిపూడి సత్యం, భూక్య స్వామి తదితరులు పాల్గొన్నారు..

# స్వచ్ఛత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత

### -స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న విప్,ఎమ్మెల్యే సౌమ్య



**నందిగామ,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదు.ఇది ప్రతి ఒక్కరి బాధ్యత.మన పట్టణాన్ని,రాష్ట్రాన్ని స్వచ్ఛంగా,అందంగా ఉంచుకోవడం కోసం మనమందరం కలిసి కృషి చేయాలని ప్రభుత్వ విప్,శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. శనివారం "స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర" కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో గల రహదారుల పక్కన కాలువలు తీసి అక్కడ జరిగిన పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్పర్సన్ మండల కృష్ణకుమారి పట్టణ పార్టీ అధ్యక్షులు రాము తదితర తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గాన్ని స్వచ్ఛంద కార్యక్రమంలో ముందుండేలా చేయడమే లక్ష్యమని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛఆంధ్రప్రదేశ్ లో వీరవల్లి పోలీసులు



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛాంధ్రా" పేరుతో కార్యక్రమాన్ని స్టేషన్‌లోని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణం మాత్రమే కాకుండా, స్టేషన్ చుట్టూ ఉన్న ప్రాంతాలను కూడా శుభ్రం చేశారు. చెత్త, మలినాలు, వాడిన ప్లాస్టిక్ వస్తువులు,వంటి వాటిని తొలగించారు. సిబ్బంది చేతులారా శ్రమదానం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛఆంధ్రప్రదేశ్ గా మారేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని వీరవల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుభ్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత. మన ఇల్లు ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో, మన గ్రామం, మన పరిసరాలు కూడా అలాగే శుభ్రంగా ఉండాలన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఆయన సూచించారు . ఇవి పర్యావరణానికి హానికరమైనవని, మన భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన వాతావరణం అందించాలంటే ఇప్పుడే అందరం మారాలి అన్నారు. పోలీసులు ప్రజల భద్రతకే కాదు %-% సమాజ అభివృద్ధికి కూడా భాగస్వాములే అని ఈ సందర్భంగా తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి, ఈ ఊహ స్వర్ణాంధ్రంగా మారాలంటే శుభ్రతనే మొదటి మెట్టు అని గుర్తించాలి అని ఎస్ఐ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

# గుడివాడ ఆధ్యాత్మిక వైభవం మరింత పెంపొందేలా గణపతి నవరాత్రి ఉత్సవాలు

### -శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవాలయంలో నవరాత్ర ఉత్సవాల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..



**గుడివాడ,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** గుడుల వాడగా ప్రసిద్ధిగాంచిన గుడివాడలో ఆధ్యాత్మిక వైభవం మరింత పెంపొందేలా గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలనీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. గుడివాడ పట్టణంలో ప్రాముఖ్యత కలిగిన మెయిన్ రోడ్డులోని శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవాలయంలో 27వ తేదీ నుండి జరగనున్న గణపతి నవరాత్ర మహోత్సవాల ఆహ్వాన పత్రికలను రాజేందర్ నగర్ లోని తన స్వగృహంలో కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నవరాత్రుల్లో స్వామివారి అలంకారాలు, పూజా కార్యక్రమాలు మరియు ఉత్సవ వివరాలను కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ ప్రజలందరిపై ప్రథమ పూజ్యుడు వినాయకుడు ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని స్వామివారి దేవాలయాల్లో గణపతి నవరాత్ర ఉత్సవాల నిర్వహణకు దేవాదాయ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. గత ప్రభుత్వం మాదిరి కాకుండా ఉత్సవ పందిళ్ళకు ప్రభుత్వం సింగిల్ విండో అనుమతులు ఇస్తుందన్నారు. గుడివాడ లో ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు ఎల్లవేళలా తన సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ సాయన రాజేష్, ఈవో యార్లగడ్డ వాసు, సభ్యులు లోయ వాసు, పంచమర్తి శ్రీనివాసులు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని, గణపతి శాస్త్రి, దేవదాయ శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర కేసరి టంగుటూరి జీవితం భావితరాలకు ఆదర్శం





**గుడివాడ,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకొని శనివారం గుడివాడ పురపాలక సంఘం నందు మునిసిపల్ కమీషనర్ సింహాద్రి మనోహర్, మేనేజర్ బి. నిర్మల కుమారి, అకౌంట్స్ ఆఫీసర్ జి. ఎటి. నాయుడు మరియు ఇతర పురపాలక సంఘ సిబ్బంది అందరూ టంగుటూరి ప్రకాశం పంతులు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టంగుటూరి ప్రకాశం పంతులు తెలుగు జాతికి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన కృషిని మరొకసారి స్మరించుకోవడం జరిగినది.

**చౌటపల్లి శాఖా గ్రంధాలయం నందు.. :** శనివారం గుడివాడ మండలం చౌటపల్లి శాఖా గ్రంధాలయం నందు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రకాశం పంతులు చిత్రపటానికి విద్యార్థులతో కలిసి గ్రంథాలయ నిర్వహకులు జి. రత్నచంద్ర పూలమాల వేసి నివాళులుర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో.. :** ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా క్లబ్ లైఫ్ పెట్రోన్ సభ్యులు పి. రవి కుమార్ వితరణతో స్థానిక జగన్నాధపురం లోని కరుణ పీఠం వృద్ధాశ్రమంలోని వృద్ధమాతలకు క్లబ్ పెర్మనెంట్ ప్రాజెక్టులో భాగంగా నెలవారి పచారి సరుకులు, బియ్యం, కూరగాయలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, వాకర్స్ ఇంటర్నేషనల్ 204 కృష్ణాజిల్లా గవర్నర్ ఎలక్ట్ వాకర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, అధ్యక్షులు కోన రామారావు, కార్యదర్శి దిమ్మిటి శ్రీనివాస రావు, మున్నలూరి రామకృష్ణ, పొన్నూరు సత్యనారాయణ, చందన వేణు నాయుడు, కొమరోలు రామకృష్ణ, మరడాని వెంకటేశ్వరరావు, కందిపల్లి సూర్యనారాయణ, వంగపండు బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

# తెల్లోడి తూటాకు రొమ్ము విరిచిన వీరుడు ఆంధ్రకేసరి



**కలిదిండి,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి పురస్కరించుకుని కలిదిండి మార్కెట్ యార్డ్ నందు మానవత కలిదిండి శాఖ అధ్యక్షులు నూకల శ్యామలరావు గుప్తా ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధుడు.. నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయ్యారు. 1940, 50 దశకాల్లో ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం ఒకరు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించారు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండెను ఉంచి ఆంధ్రకేసరి అని పేరు పొందినవారు. లాభదాయకమైన న్యాయవాద వృత్తిని వదిలి ఇంగ్లీషు, తెలుగు, తమిళ భాషలలో ఏకకాలమున విడుదలవుతున్న స్వరాజ్య పత్రికకు సంపాదకత్వం చేపట్టాడు. మానవత చైర్మన్ పేటేటి వివేకానంద మాట్లాడుతూ నిస్వార్థంతో దేశ స్వాతంత్ర్యానికి, రాష్ట్ర అభివృద్ధికి పాటుపడిన టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం నేటియువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని, వారి చరిత్ర నేటి విద్యార్థులు తెలుసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంనకు మానవత సంస్థ జిల్లా జాయింట్ కార్యదర్శి గోదావరి సత్యనారాయణ, గౌరవ డైరెక్టర్ మారుబోయిన రత్నారావు మరియు కార్యవర్గ సభ్యులు డైరెక్టర్లు పాల్గొన్నారు.

# వాసవి జాగృతి క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో గుప్పెడు బియ్యం కార్యక్రమం..



**గుడివాడ,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ అధ్యక్షులు తిరివీధి వేణుగోపాల్ గారి ఆదేశాల మేరకు ప్రతినెల గుప్పెడు బియ్యం కార్యక్రమంలో భాగంగా అమావాస్య రోజున పురస్కరించుకొని గుడివాడ ఆర్యవైశ్య కళ్యాణ మందిరం నిర్వాహకులు పోకూరి మోహన్ రావు కి 26 కిలోల బియ్యం ప్రతినెల శ్రవణా నక్షత్రం రోజున జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి ఆర్యవైశ్య ప్రముఖులు మరియు క్లబ్ సభ్యులు బొగ్గరపు తిరుపతయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు శేగు వెంకట ప్రసాద్ వారి శ్రీమతి బబిత, క్లబ్ కార్యదర్శి కంతేటి హరినాథ్ బాబు, నేత్రదాన ప్రోత్సాహకులు మరియు డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ గాదె మోహన్ బాబు, కృష్ణాజిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగ అధ్యక్షురాలు పోకూరి రాజేశ్వరి, తుమ్మలపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వేంకటేశ్వరస్వామి దేవస్థానం నందు సామూహిక కుంకుమార్చనలు..



**గుడివాడ,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** స్థానిక పాటి మీద జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రావణమాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారికి భక్తుల సహాయ సహకారములతో గాజుల అలంకరణ మరియు సామూహిక కుంకుమార్చనలు ఆలయ అర్చక స్వామి శ్రీ వేదాంతం అప్పలాచార్యులు సారథ్యంలో అత్యంత వైభవోపేతముగా నిర్వహించారు.. అమ్మవారి గాజుల అలంకరణలో దర్శనము ఇచ్చుచున్నారని యావన్మంది భక్తులు శ్రీ అమ్మవారిని దర్శించుకుని పునీతులు కాగలరని కోరుతూ ఈ సామూహిక కుంకుమార్చన లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేసారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు మాట్లాడుతూ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. దేవస్థానం అభివృద్ధికి భక్తులు తమవంతు ప్రోత్సాహాన్ని అందజేయాలనీ ఈ.ఓ. కోరారు.

# ఆర్పీలకు నష్టం కలిగించే ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలి

- ఏపీ మెప్మా ఆర్.పి (పట్టణ రిసోర్స్ పర్సన్స్) ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలిగా యమ్ దీవెన..



**గుడివాడ,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** పట్టణంలో ఏపీ మెప్మా ఆర్. పి (పట్టణ రిసోర్స్ పర్సన్స్) ఉద్యోగుల సంఘం (సిఐటియు) అనుబంధం జిల్లా ప్రథమ మహాసభ ఎం దీవెన, జె.ఝాన్సీ ల శనివారం అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ధనలక్ష్మి పాల్గొని వాళ్ల సమస్యలను చర్చించి ఐక్యంగా ఆర్పీలపై నష్టం కలిగించే ప్రభుత్వ విధానాల తిప్పికొట్టాలని పిలుపిచ్చారు. మచిలీపట్నం, పెడన, గుడివాడ, ఉయ్యూరు, తాడిగడప, మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే ఆర్పీలను అందరు పాల్గొని నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా ఎం. దీవెన, ప్రధాన కార్యదర్శిగా జె. ఝాన్సీ, కోశాధికారిగా కేపీ మాధవి, సహాయ కార్యదర్శి పి జ్యోతి, ఉపాధ్యక్షురాలు లక్ష్మీ కుమారి లను మరియు 15 మందితో జిల్లా కమిటీ సభ్యుల్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వేతనాలు పెంచాలి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలి పని భారాన్ని తగ్గించాలి ఆన్లైన్ యాప్ లను శిక్షణ ఇవ్వాలి ఈ తీర్మానాలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి ధనశ్రీ కృష్ణాజిల్లా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ రమాదేవి సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



శనివారం రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో గుడివాడ టూ పామర్రు హైవే నందు షుమారు 40 మొక్కలు నాటుతున్న దృశ్యం.. ఈ కార్యక్రమం లో క్లబ్ ప్రెసిడెంట్ వై. నాగేశ్వరావు, సెక్రటరీ జి. కిరణ్ బాబు, పాస్ట్ ప్రెసిడెంట్స్ ఏ. సుబ్రహ్మణ్యేశ్వర రావు, బి. శంకర రావు, జె. ఉమామహేశ్వరరావు, వై. సుహాస్ మొదలగు వారు పాలుగోన్నారు.

–గుడివాడ,ఆగష్టు 23 (వార్తాప్రభ) :

# వినియోగదారుల కు విశిష్ట సేవలు అందించేందుకు కృషి

### -బిఎస్ఎల్ఎన్ జనరల్ మేనేజర్ ఎల్ శీను



**ఏలూరు,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** భారత్ సంచార్ నిగం లిమిటెడ్ సంస్థ వినియోగదారుల సౌకర్యార్థం అందుబాటులో విశిష్టమైన సేవలు టెలికాం రంగంలో అందిస్తున్నామని బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ ఎల్ శ్రీను తెలిపారు. బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఈరోజు విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ వినియోగదారుల కోసం ఒక రూపాయికి సిమ్ కార్డు నెలరోజుల వ్యాలిడిటితో అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఫైబర్ టీవీ బేసిక్ ప్లాన్ ద్వారా కేవలం 400 రూపాయలతో ఇంటర్నెట్ తో పాటు 444 టీవీ చానల్స్, 9 ఓ టి టి చానల్స్ అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా వినియోగదారులకు నిరంతరం సేవలు అందించేందుకు సెల్ టవర్ లో నూతనంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు మొదటి నెల సౌకర్యం అంతేకాకుండా తర్వాత మూడు నెలలకు వంద రూపాయలు డిస్కౌంట్తో భారత్ ఫైబర్ నెట్ సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు.

# మెప్మా స్టాల్ లను ప్రారంభించిన చైర్ పర్సన్



**నందిగామ,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మెప్మా స్టాల్ ను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాలతో మెప్మా సంస్థ ఆధ్వర్యం మెప్మా అర్బన్ మార్కెట్ స్టాల్లను కూటమి నేతలతో కలిసి మునిసిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి ప్రారంభించారు.

# ఆల్ ఇండియా ఫెన్సింగ్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డా.సుగుణారెడ్డి



**కాకినాడ,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** ఆల్ ఇండియా ఫెన్సింగ్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ సుగుణా రెడ్డి ఎన్నిక అయ్యారు. ఈ నెల 20వ తేదీన నైనిటాల్లో జరిగిన ఆల్ ఇండియా ఫెన్సింగ్ అసోసియేషన్ కు ఎన్నికలు నిర్వహించగా, ఆలిండియా ఫెన్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజీవ్ మెహతా, పలు రాష్ట్రాల ఫెన్సింగ్ ప్రతినిధులు, ప్రెసిడెంట్లు సెక్రటరీలు పాల్గొనగా డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డిని ఏకగ్రీవంగా ఆలిండియా ఫెన్సింగ్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సుగుణా రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఫెన్సింగ్ జాతీయస్థాయిలో మంచి స్థానంలో నిలిచేలా తమ వంతు కృషి నిరంతరం చేస్తానని, తనపై వున్న నమ్మకంతో ఇంతటి బృహత్తర బాధ్యత అప్పగించినందుకు, తన సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేసారు. ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో ఫెన్సింగ్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ పదవిని అందుకున్నందుకు డాక్టర్ సుగుణారెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

# వంగవీటిమోహనరంగా విగ్రహాలకు పేడ పూయటం పిరికిపందల చర్య



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా కలదిండి రుద్రవరం గ్రామాల్లో పేద బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా అసువులు బాసిన స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహాలకు పేడ రాయటం హేయమైన చర్యని ఏఎంసీ మాజీ డైరెక్టర్ కోడేబోయిన బాబి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. పేద వర్గాల కోసం అహర్నిశలు పాటుబడిన మాజీ శాసనసభ్యుడు వంగవీటి మోహన రంగా అని ఈ రాష్ట్రంలో ఆయనకు ఉన్న ఆదరణ చూసి వారవలేని కొంతమంది ఇటువంటి చర్యలకు పాల్పడ్డారని అటువంటి వారి పైన వెంటనే చర్య తీసుకుని వేరొక చోట జరగకుండా చూడాలని బాబీ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# ట్రేడ్ లైసెన్స్ లేని వ్యాపారులపై చర్యలు : కమిషనర్ మనోహర్



**గుడివాడ,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** పట్టణ పరిధిలోని ప్రతి వ్యాపారస్తుడు ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలి.. లేని వారిపై మున్సిపల్ చట్టాల ప్రకారం చర్యలు ఉంటాయనీ కమిషనర్ మనోహర్ హెచ్చరించారు. గుడివాడ పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ మనోహర్ శనివారం ఆయనను కలిసిన మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘ చట్టం, 1965లోని సెక్షన్ 263 మరియు 336 ప్రకారము పట్టణ పరిధిలోని ప్రతి వ్యాపారస్తుడు ట్రేడ్ లైసెన్స్ పొందాలని మున్సిపల్ సింహాద్రి మనోహర్ సూచించారు. ట్రేడ్స్ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారము అప్లికేషన్ పూర్తి చేసి, నిర్ణీత ఫీజు చెల్లించి ప్రతి వ్యాపారస్తుడు తప్పనిసరిగా డి అండ్ ఓ ట్రేడ్స్ లైసెన్స్ పొందాలన్నారు. అవగాహన లేమితో కొందరు వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. ఇప్పటికే స్పెషల్ డ్రైవ్ లు మొదలుపెట్టామని, గత 15 రోజుల వ్యవధిలో 3 వందల మంది వ్యాపారస్తులు కొత్తగా లైసెన్సులు పొందినట్లు కమిషనర్ తెలిపారు. లైసెన్సులు లేని వ్యాపారస్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కమిషనర్ హెచ్చరించారు.

# యువతలో పరిశోధన స్ఫూర్తి పెరగాలి

**-గోరా టెక్నో హబ్ ఆధ్వర్యంలో జాతీయ అంతరిక్ష దినోత్సవం**






**విజయవాడ,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** యువతలో సృజనాత్మకత, పరిశోధన స్ఫూర్తి పెంపొందితే భారతదేశ అంతరిక్ష రంగంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తుందని ఇన్నర్ వీల్ డిస్టిక్ 302 పూర్వ చైర్మన్ జి .రష్మీ అన్నారు. అంతరిక్ష విజయాలు కేవలం శాస్త్రవేత్తలకు మాత్రమే కాదు ప్రతి పౌరుడికి గర్వకారణం అని ఆమె పేర్కొన్నారు. ఆగస్టు 23 జాతీయ అంతరిక్ష దినోత్సవం పురస్కరించుకొని గోరా టెక్నో హబ్ విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేసింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జి. రష్మీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తల నిరంతర కృషితో అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయాలు ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తు న్నాయని ఆమె వివరించారు. చంద్రయాన్, మంగళయాన్ వంటి అనేక విజయవంత మైన మిషన్లో భారత శాస్త్రవేత్తల ప్రతిభకు నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ఇదే సందర్భంగా గోరా టెక్నో హబ్ జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని మూడు పోస్టర్లను విద్యార్థిని విద్యార్థులు చేత విడుదల చేసింది. అనంతరం యువతలో శాస్త్ర సాంకేతిక ఆవిష్కరణలు అంతరిక్ష అన్వేషణలపై ఆసక్తి పెంచేలా గోర టెక్నో హబ్ ఏర్పాటు చేసిన వివిధ అంతరిక్ష నమూనాలు కొన్ని సాంకేతిక వివరణాత్మక నమూనాలు అద్భుతంగా మరిచిన భవిష్యత్తు సాంకేతిక విజయాల వీడియోలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారిలో శాస్త్ర సాంకేతికతపై అమితాశక్తిని కలిగించాయి .ఈ కార్యక్రమానికి విచ్చేసిన అధ్యాపకులు మాట్లాడుతూ అంతరిక్ష శాస్త్రం పట్ల యువతలో ఆసక్తి పెంపొందేలా ఎన్నో విషయాలను ఎంతో సమర్ధంగా ఏర్పాటు చేసిన గోరా టెక్నో హబ్ ను కొనియాడారు. ఇటువంటి ప్రదర్శన వల్ల యువత అంతరిక్ష శాస్త్రం పై ఎంతో మక్కువ పెంచు పెంపొందించుకోవటమే కాకుండా భవిష్యత్తులో భారత్ అంతరిక్షంలో వెలుగు ఉండేందుకు మార్గం సుగము అవుతుందని పేర్కొన్నారు.

# టి సి ఎస్ ఇంటర్వ్యూలకు అర్హత సాధించిన శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజ్ విద్యార్థులు.



**చల్లపల్లి/అవనిగడ్డ,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా చల్లపల్లికి చెందిన శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రఖ్యాత సాఫ్ట్వేర్ కంపెనీ టిసిఎస్ లో ఉద్యోగాలకు ఫైనల్ ఇంటర్వ్యూలకు అర్హత సాధించారు. ఈనెల 9వ తేదీన విజయవాడలో నిర్వహించిన టి సి ఎస్( ఎన్ క్యూ టి) పరీక్షకు శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజ్ ఫైనల్ ఇయర్ బీఎస్సీ , బీకాం చదువుతున్న 58 మంది విద్యార్థులు యాజమాన్యం ఏర్పాటు చేసిన కాలేజ్ బస్సులలో వెళ్లి అర్హత పరీక్షకు హాజరయ్యారు. శనివారం విడుదలైన టి సి ఎస్ ఫలితాలలో 19 మంది విద్యార్థులు 60 శాతం పైగా మార్కులు సాధించి త్వరలో జరగబోవు ఫైనల్ ఇంటర్వ్యూలకు అర్హత సాధించినట్లు టిసిఎస్ హెఆర్ డిపార్ట్మెంట్ నుండి సమాచారం అందింది. ఫైనల్ ఇంటర్వ్యూకు అర్హత సాధించిన విద్యార్థిని విద్యార్థులను శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్, ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్ బాబు, కంప్యూటర్స్ హెడ్ పి. శంకర్రావు లతో పాటు అధ్యాపక బృందం అభినందించారు. విద్యార్థులందరికీ గత రెండు నెలల నుండి ప్రతిరోజు సాయంత్రం రెండు గంటలపాటు శిక్షణ ఇప్పించటం జరిగిందని, మారుమూల పల్లెలలో కూలీ పనులు చేసుకునే కుటుంబాల నుండి వచ్చి మా డిగ్రీ కాలేజీలో చదువుతూ టెక్నికల్ విద్యార్థులకు ఏమాత్రం తీసిపోకుండా సాఫ్ట్వేర్ ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలియజేయుటకు గర్వపడుతున్నామని కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్,ప్రిన్సిపల్ పెమ్మసాని రమేష్ బాబు లు తెలిపారు.

# కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములు : మండలి బుద్ధప్రసాద్

**-మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం.**





**అవనిగడ్డ,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో యువతకు మెగా డీఎస్సీ ద్వారా 16,347 ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులు ఇస్తున్న కూటమి ప్రభుత్వానికి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ మెరిట్ జాబితా విడుదల చేసిన సందర్భంగా శనివారం అవనిగడ్డ వంతెన సెంటరులో కూటమి నాయకులు, డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులు సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నుంచి భారీ ర్యాలీగా తరలివచ్చి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఏటా జాబ్ క్యాలెండరు, మెగా డీఎస్సీ హామీ ఇచ్చి యువతను జగన్మోహనరెడ్డి నిలువునా మోసం చేశారన్నారు. గత టీడీపీ ప్రభుత్వాలలో 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు తొమ్మిది సార్లు డీఎస్సీ నిర్వహించి యువతకు ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులు ఇచ్చారని గుర్తు చేశారు. ఈసారి కూడా కూటమి ప్రభుత్వంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఏడాదిలోనే మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 కుటుంబాలకు వెలుగును ప్రసాదించారని తెలిపారు. ప్రధానంగా డీఎస్సీ శిక్షణకు రాష్ట్రంలోనే ముఖ్య కేంద్రమైన అవనిగడ్డలో గత ఆరేళ్లుగా నివసిస్తూ ఇక్కడే చిరు ఉద్యోగాలు, పొలం పనులు చేసుకుంటూ కుటుంబాలకు దూరంగా ఉంటూ కఠోర శ్రమతో ఈ మెగా డీఎస్సీలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తున్న అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్, యువత ఉజ్వల భవితకు బాటలు వేసేందుకు కూటమి ప్రభుత్వం ఐటీ, ఏఐ, క్వాంటం వ్యాలీ ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం విస్తృత కృషి చేస్తోందన్నారు. టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం త్వరలో గ్రూప్-1, గ్రూప్-2, మరో మెగా డీఎస్సీ ఇస్తుందని తెలిపారు.

# వ్యక్తిత్వ వికాసం పై అవగాహన సదస్సు



**గుడివాడ,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** ఆధునిక కాలంలో స్వీయ- అనుకూలత, వ్యక్తిగత అభివృద్ధి -సంరక్షణ మరియు మానసిక ఆరోగ్యం పై శ్రీమతి పి. బిజయ లక్ష్మి, సైకాలజిస్ట్ మరియు మోటివేషనల్ స్పీకర్ నూతన విద్యార్థులకు తెలిపారు. అక్కినేని నాగేశ్వరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో జరిగిన "వ్యక్తిత్వ వికాసం పై అవగాహన సదస్సు" అనే అవగాహన సదస్సులో అమె విద్యార్థులతో మాట్లాడుతూ ఆధునిక విద్య కేవలం పుస్తక పరిజ్ఞానికే పరిమితం కాకుండా విద్యార్థులను వేగంగా మారుతున్న ప్రపంచానికి సిద్ధం చేయడానికి అవసరమైన జ్ఞానం నైపుణ్యాల కలయికతో సన్నద్ధం చేయాలని తెలిపారు. మారుతున్న పరిస్థితులకు అలవాటు పడటం కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం ఎదురు దెబ్బలను తట్టుకొని నిలబడటం చాలా ముఖ్యమని తమ సొంత భావోద్వేగాలను అర్థం చేసుకోవడం ఇతరులను పట్ల సానుభూతి చూపడం సమర్థవంతమైన టీం వర్క్ అవసరమని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులలో స్వీయ సామర్థ్యాన్ని పెంచే "ప్లాటినం అవర్" గా ఉదయం వేళలు పరిగణించబడతాయి అని, చదువులలో సమయపాలన, సానుకూల దృక్పథం ఉన్న వ్యక్తులతో స్నేహంగా ఉండాలని, తరగతిలో ప్రశ్నలు అడగడం మరియు సమాధానం ఇవ్వడం చెయ్యాలని మరియు తల్లిదండ్రుల గొప్పదనం వారిని ఎలా గౌరవించాలి అనే విషయాలను సూచించారు. ఈ అవగాహన సదస్సులో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె యెస్ అప్పారావు, ప్రెసిడెంట్ ఎల్ ఆర్ కె ప్రసాద్, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆరిగ రామారావు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



గుడివాడ పట్టణం బంటుమిల్లి రోడ్డు లో వేంచేసియున్న శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఐదు అంతస్తుల రాజగోపురం పనులు ప్రారంభం జరిగి ఉన్నందున సదర్ / రాజగోపురం నిర్మాణం నిమిత్తం గుడివాడ పట్టణ వాస్తవ్యులు పువ్వాడ వెంకట లక్ష్మణ కుమార్ -వెంకట సునీత దంపతులు 50116/-విరాళముగా ఇచ్చి ఉన్నారు అని కార్యనిర్వహణాధికారి కె. వి. గోపాలరావు ఒక ప్రకటనలో తెలియజేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు తూంపూడి సాంబశివరావు, పట్టపు చిన్న లు పాల్గొన్నారు.

-గుడివాడ,ఆగష్టు 23 (వార్తాప్రభ) :

# రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

**గన్నవరం,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును.. రేపు అనగా ఆగస్టు 24, ఆదివారం ఉదయం 08:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు హరిజనవాడ, గ్యాస్ కంపెనీ ఏరియా, చర్చి రోడ్డు, రాయ్ నగర్, ఎమ్మార్వో ఆఫీస్ ఏరియా, గౌడ్ పేట, చెంచుల కాలనీ, దుర్గాపురం, ఎయిర్పోర్ట్ సిటీ, శ్రీనగర్ కాలనీ మొత్తం, బస్టాండ్ ఏరియా,విద్యానగర్, బుద్ధవరం రోడ్డు, ఎండిఓ ఆఫీస్ ఏరియా, సుబ్బారావు నగర్, మదర్ తెరిసా కాలనీ, ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును కావున గృహ వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు, పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

# టంగుటూరు ప్రకాశం పంతులు 153 వ జయంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా నూజివీడు మండలం మద్దాయి కుంట గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు అధ్యక్షతన టంగుటూరు ప్రకాశం పంతులుగారు 153 వ జయంతి వేడుకల ఘనంగా నిర్వహించారు. ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి విద్యార్థుల సమక్షంలో ఘనంగా నివాళులర్పించారు. నేటి తరం విద్యార్థులు నిజాయితీ,ధైర్యం, దేశభక్తి మొదటి ముఖ్యమంత్రిగా బ్రిటిష్ సైన్యాన్ని ఎదిరించిన తెలుగు వ్యక్తిగా ఆంధ్ర కేసరిగా పిలవబడిన ప్రకాశం పంతులు జీవితం నేటితరం అందరూ అనుసరించాలని భాస్కర్ రావు సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఇటీవల ఆకస్మికంగా మరణించిన చిక్కాల నరేంద్ర జ్ఞాపకార్థం అతని స్నేహితులు మరియు మర్రిబంధం యూత్ తరఫున ఎస్ఎంసి చైర్మన్ ఎర్రబాల శివరామకృష్ణ ప్రోత్సాహంతో, గ్రామ పెద్దలు సమక్షంలో ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావుకు మైక్ అందించారు. ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మైక్ అందజేసిన మర్రిబంధం యూత్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎంసి చైర్మన్ ఎర్రబాల శివరామకృష్ణ, గ్రామ ప్రముఖులు తిరుమలరెడ్డి నాగరాజు వజ్జా రాము, గణేష్, వంగమూడి ఆనంద్, ఉపాధ్యాయులుతొమ్మాండ్రు యువరాజ, తదితరులు పాల్గొన్నారు.

## జి.కొండూరులో

# కోతులు,కుక్కల బెడద

## గ్రామంలో విచ్చలవిడిగా సంచరిస్తున్న కోతులు,కుక్కలు

- కోతులు,కుక్కల దాడిలో గాయపడి ఆస్పత్రి పాలవుతున్న గ్రామ ప్రజలు
- కోతులు,కుక్కల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్తులు







**కోతులు,కుక్కలతో జనాలు పడుతున్న ఇబ్బందులు అన్నీ...ఇన్నీ కావు...!గుంపులు గుంపులుగా సంచరిస్తూ ఏమాత్రం ఆదమరిచి ఉన్నా ఇళ్లలోకి చొరబడుతున్నాయి.కుక్కలు పాదచారుల వెంటపడి కరుస్తున్నాయి.కోతులైతే మనుషులను భయభ్రాంతులకు గురి చేస్తున్నా యి.కుక్కలు,కోతులు చిన్న పిల్లలను సైతం వదలడంలేదు. వీటి బారిన పడి ఆసుపత్రికి వస్తున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. శనివారం జి.కొండూరు చెరువు ఏరియాలో ఇంటి వద్ద ఆడుకుంటున్న పిల్లవాడిపై కోతులు దాడి చేసి గాయపరిచాయి.కోతులు, కుక్కల బెడద భరించలేకున్నామని, వీటి నిర్మూలనకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.**

**జి.కొండూరు,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో ప్రజలకు కోతులు కుక్కల బెడద ఎక్కువయ్యింది.గ్రామంలో ఏ వీధిలో చూసినా కోతులు, కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తు న్నాయి. పురవీధులలో వచ్చే పోయే వారిని భయపెడుతూ,దాడి చేసి మరీ గాయ పరుస్తున్నాయి.వీటి బారినపడి తీవ్ర రక్త గాయాలతో బాధితులు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు.గ్రామంలో కోతులు, కుక్కల సమస్యపై ఎన్నిసార్లు అధికారులకు,పాలకులకు మొరపెటు ్టకున్నా ఫలితం ఉండటం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో కుక్కలు, కోతుల సంతతి రోజురోజుకు పెరిగిపో తుందని, ఏ వీధిలో చూసినా పదుల సంఖ్యలో కుక్కలు, కోతులు దర్శనమిస్తు న్నాయని గ్రామ ప్రజలు వాపోతున్నారు.వీటికి దడిసి ఇంటి తలుపులు తెరిచి ఉంచాలంటేనే భయమేస్తోందని,ఇంటిలో మనుషులు ఉన్నప్పటికీ రెప్పపాటులో ఇంటి లోపలికి చొరబడి విలువైన వస్తువులను, నిత్యవసర సరుకులను పాడుచేస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కుక్కలు, కోతుల బారినపడి గాయాలతో చాలా మంది రేబిస్ ఇంజక్షన్లు చేయించు కోవడానికి ఆసుపత్రి కి వస్తున్నారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది చెప్పడం విశేషం.కోతులు,కుక్కలు మనుషులపై దాడి చేసి ఎక్కడపడితే అక్కడ శరీరాన్ని గాయ పరుస్తూ కండ ఊడే వరకు వదలడం లేదని బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. అరుబయట ఆడుకుంటున్న చిన్న పిల్లలను సైతం కోతులు దాడి చేస్తున్నాయి. సమస్య తీవ్రమవుతున్నప్పటికీ అధికారులకు చీమ కుట్టినట్లయినా లేదని గ్రామ ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.మరోవైపు మూగజీవాల సంరక్షణ చట్టం కారణంగా వాటి జోలికి వెళ్లడం లేదంటు న్నారు.దీంతో ఎక్కడ చూసినా కోతులు, కుక్కలు గుంపులు,గుంపులుగా కనిపిస్తున్నాయి.కనీసం వాటికి పిల్లలు పుట్టకుండా శస్త్ర చికిత్సలు చేయాల్సి ఉన్నప్పటికీ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం గాని, రేబిస్ వ్యాధి రాకుండా టీకాలు వేయించడం లాంటి చర్యలు చేపట్టడం లేదు.ఇక పందుల పరిస్థితి చెప్పాల్సిన పని లేదు.ఫిర్యాదు లు వచ్చిన సమయంలో పందుల పెంపకం దారులను పిలిచి హెచ్చరికలు చేసి చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణ లు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.దీంతో జనావాసాల్లో వాటి సంచారం యధాతథంగా ఉంటోంది.ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధి కారులు స్పందించి గ్రామంలో కోతులు కుక్కల సమస్యను తొలగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



జి.కొండూరు తహశీల్దార్ కార్యాలయం లో

# పీఎం రిలీఫ్ ఫండ్ సహాయం అందజేసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** అనారోగ్యంతో బాధపడుతున్న లబ్ధిదారునికి వైద్య సహాయం కోసం మంజూరైన పీఎం రిలీఫ్ ఫండ్ సహాయాన్ని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ శనివారం లబ్ధిదారునికి అందజేశారు. కాకినాడ జిల్లా గండేపల్లి గ్రామానికి చెందిన కటకం వెంకటరమణ హెర్నియా, హిమోఫిలియా వ్యాధులతో బాధపడుతూ చికిత్స కోసం వెల్లూరులో సిఎంసి ఆసుపత్రిలో చేరగా వైద్యానికి రూ.6 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు తెలుపగా, నిరుపేద కుటుంబానికి చెందిన వెంకట రమణ అంత ఖర్చు భరించే స్తోమత లేకపోవడంతో సహాయం కోసం ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ను సంప్రదించగా, వెంటనే స్పందించిన ఆయన ఆర్థిక సహాయం మంజూరు చేయాలని పిఎం రిలీఫ్ ఫండ్ కు లేఖ రాయగా రూ.6లక్షలు మంజూరయ్యాయి. శనివారం కాకినాడ క్యాంపు కార్యాలయంలో సహాయనిధి పత్రాన్ని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ లబ్ధిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ కుటుంబ సభ్యులు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ బాలసౌరి,ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్....



**కృత్తివెన్ను,ఆగష్టు 23 (వార్తాప్రభ) :** శనివారం మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలసౌరితో కలిసి పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బంటుమిల్లి మండలంలో కోల్ ఇండియా వారి సహకారంతో సి ఎస్ ఆర్ నిధులనుండి ముంజులూరులో 12.63 లక్షల వ్యయంతో మైక్రో ఫిల్టర్ ను, సాతులూరులో 12.63 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మైక్రో ఫిల్టర్ ను, ములపర్రు లో 12.63 లక్షలతో ఏర్పాటుచేసిన మైక్రో ఫిల్టర్ ను, నాగన్న చెరువు గ్రామంలో 15.00 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మైక్రో ఫిల్టర్ ను ఎంపీ బాలసౌరి ఎమ్మెల్యే త కృష్ణ ప్రసాద్ చేతులమీదుగా ప్రారంభించారు. ముంజులూరు గ్రామంలో కోల్ ఇండియా వారి సౌజన్యంతో CSR నిధులు రూ " 12:63 లక్షల విలువగల 0.5 MLD మైక్రో ఫిల్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి మరియు పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఈ కార్యక్రమంలో కూటమీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు..



**ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కమ్యూనిటీ హాలు లో శనివారం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ (nidm) సంస్థ ప్రతినిధుల బృందం ప్రకృతి వైపరీత్యాల వల్ల విపత్తులు సంభవించినప్పుడు ఎలా ఎదుర్కోవాలి, ఎలాంటి జాగ్రత్త తీసుకోవాలి అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.**

-జి.కొండూరు,ఆగష్టు 23 (వార్తాప్రభ) :

# డ్రోన్ సహాయంతో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించిన ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం



**ఏలూరు జిల్లా/ నూజివీడు, ఆగష్టు 23 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ నూజివీడు డీఎస్పీ శ్రీ కె.వి. వి.ఎన్.వి. ప్రసాద్ ఆదేశాలపై నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ కె. రామకృష్ణ ఆధ్వర్యం లో నూజివీడు రూరల్ ఎస్ఐ జ్యోతిబసు సిబ్బందితో కలిసి మర్రికుంట, జంగంగూడెం అటవీ ప్రాంతంలో డ్రోన్ ద్వారా ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ డ్రోన్ కెమెరా సహాయంతో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ నాటు సారా తయారీ, ఇతర చట్ట విరుద్ధ చర్యలపై నిఘా పెట్టారు. ఈ సందర్భంగా నూజివీడు రూరల్ ఎస్ఐ జ్యోతిబసు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాల నిర్మూలన కోసం మారుమూల ప్రాంతాలను కూడా జల్లెడ పడుతున్నామన్నారు. డ్రోన్ పర్యవేక్షణను కొనసాగించి అక్రమ చర్యలను అరికట్టేందుకు కృషి చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ప్రజలు అసాంఘిక కార్యకలాపాలైన పేకాట, కోడిపందాలు, నాటు సారా తయారీ వంటి వాటికి ఆకర్షితులు కాకుండా ఉండాలని, సమాజాన్ని ఆర్థిక, సామాజికంగా దెబ్బతీసే ఇటువంటి చర్యలను అరికట్టేందుకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎక్కడైనా ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 112 ద్వారా సమాచారం అందించాలని కోరారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188